Email:prajamantalu@gmail.com

www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 124

పేజీలు - 8 వెల-రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

మంగళవారం 31, అక్టోబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon, Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## కాంగ్రెస్‌లో ముదురుతున్న టిక్కెట్ల రచ్చ



2లో..





# ఆగమాగం కావద్దు

- ఆలోచించి ఓట్లు వేయాలి
- పదేళ్లలో తెలంగాణ ఎలా అభివృద్ధి చెందిందో చూడాలి
- కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాల కొలిమి తప్పదు
- నిజాంసాగర్‌ను నిండా ముంచినోళ్లను నమ్మొద్దు
- దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడు దారుణం
- మేం తలచుకుంటే దుమ్ము కూడా మిగలదు
- ప్రజాశీర్వాద సభల్లో సిఎం కెసిఆర్ విమర్శలు

నిజామాబాద్,అక్టోబర్30(ఆర్ఎన్ఎ): ఓటు ఒక బ్రహ్మాస్త్రం అని దాన్ని సరైన పద్ధతుల్లోనే వాడితేనే మన తలరాత మారుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. గత పదేళ్లో తెలంగాణ ఎలా అభివృద్ధి చెందిందో మీ కళ్లముందే ఉందని అన్నారు. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే మళ్లీ కష్టాల కొలిమిలో పడతామని హెచ్చరించారు. దుబ్బాక కాంగ్రెస్ అభ్యర్థి, ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. నిజామాబాద్ జిల్లాలో జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత అసెంబ్లీకి మూడోసారి ఎన్నికలు జరుగుతున్నాయి. ఎలక్షన్లు వచ్చినప్పుడు అనే పార్టీలు వస్తాయి.. అనేక మంది నాయకులు అనేక మాటలు చెప్తారు. కానీ ఆలోచన చేసి ఓటు వేయాలి. ఆగమాగం కావొద్దు. సొంత విచక్షణతో ఓటు వేయాలి. ఎవరో చెప్పారు అని ఓటేస్తే పరిస్థితి ఉల్టాపల్టా అవుతుందని కేసీఆర్ పేర్కొన్నారు. పదేండ్ల కింద మన పరిస్థితి ఎలా ఉండే.. ఇవాళ ఎలా ఉందో ఆలోచించి ఓటు వేయాలని కేసీఆర్ సూచించారు. జుక్కల్ నియోజకవర్గం వెనుకబడ్డ ప్రాంతం.. కారు చీకటి, మంచినీళ్లు, సాగునీళ్లు లేవు. దూర ప్రాంతాలకు వలసపోయిన పరిస్థితి. రైతులు అప్పులు కట్టలేక, బోర్లు వేయలేక ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి. అవన్నీ మనం చూశాం. నేను 27 బోర్లు వేస్తేకానీ నీళ్లు రాలేదు. అలాంటి బాధలు మనం అనుభవించాం అని కేసీఆర్ గుర్తు చేశారు. ఇవాళ తెలంగాణలో మిషన్ కాకతీయ కింద చెరువులను బాగు చేసుకున్నాం అని కేసీఆర్ తెలిపారు. వాగుల మీద చెక్ డ్యాంలు కట్టుకున్నాం. ప్రాజెక్టుల ద్వారా నీళ్లు తెచ్చుకుంటున్నాం. 100 ఏండ్ల కింద నిజాం రాజు నిజాం సాగర్ కట్టారు. సమైక్య పాలకుల రాజ్యంలో నిజాంసాగర్ ఎండిపోయింది. మన బాధలు ప్రపంచానికి తెలియాలని ఎండిపోయిన నిజాం సాగర్‌లోనే తెలంగాణ ఉద్యమం మీటింగ్ పెట్టుకున్నామని కేసీఆర్ గుర్తు చేశారు. ఇలా ఎన్నో బాధలు పడ్డ తర్వాత 2000లో ఉద్యమానికి శ్రీకారం మిగతా 3లో..

## చివరివరకు ఉత్కంఠంగా సాగనున్న

# కోరుట్ల ఎన్నికలు

- వారసత్వం కొరకు కాంగ్రెస్,భారాస అభ్యర్థుల తపన
- బీసీ కార్డు తో బిజేపి అభ్యర్థి అరవింద్ పోటీ



కోరుట్ల-ప్రజామంటలు

కోరుట్ల నియోజకవర్గంలో పోటీ రసవత్తరంగా మారుతుంది. బిజేపి పార్లమెంట్ సభ్యుడు బజ్ అభ్యర్థిగా రంగంలోకి దిగడంతో, కాంగ్రెస్, భారతీయ రాష్ట్ర సమితి అభ్యర్థులకు గట్టి పోటీ ఏర్పడింది. ఎప్పుడో 35 సంవత్సరాల క్రితం బీసీలు నాయకత్వం వహించిన బుగ్గారం నియోజకవర్గంలోని కొంత భాగం, మెటుపల్లీ లోని కొంత భాగంతో, 200 లో ఏర్పడ్డ కోరుట్ల నియోజక వర్గం నుండి వెలమ సామాజిక వర్గం నుండి ఒకే ఒక వ్యక్తి ఎమ్మెల్యే గా గెలుపొందుతూ వస్తున్నాడు. ముందు తెలుగుదేశం, ఆ తరువాత భారతీయ రాష్ట్ర సమితి అభ్యర్థిగా 2018 లో గెలిచిన కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఈ సారి తన తనయుడు మిగతా 3లో..

## పాలేరు ఎన్నికల బరిలో వైఎస్ షర్మిల

### నవంబర్ 4న నామినేషన్ వేసే అవకాశం



హైదరాబాద్,-ప్రజామంటలు

షర్మిల పోటీపై క్లారిటీ వచ్చింది. గతంలో చెప్పినట్టుగానే పాలేరు నుంచి బరిలోకి దిగుతున్నారు. నవంబర్ ఒకటో తేది నుంచి ప్రచారం షురూ చేస్తున్నారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పోటీపై క్లారిటీ వచ్చింది. గతంలో షర్మిల చెప్పినట్లుగానే పాలేరు నుంచే బరిలోకి దిగుతున్నారు. మిగతా 3లో..


## ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం

- ఎన్నికల ప్రచారంలో ఉండగా కత్తితో దాడి
- దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో ఘటన
- చికిత్సకై సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలింపు
- దాడి ఘటనలో కేసు నమోదు
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోండి
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఆదేశం

3లో..

## ఆమ్‌ఆద్మీ నేత మనీష్ సిసోడియాకు ఎదురుదెబ్బ

### బెయిల్ కోసం వేసిన పిటిషన్ కొట్టివేత



ఢిల్లీ,అక్టోబర్30 : ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుల్లో అరెస్టైన ఢిల్లీ మాజీ ఉప ముఖ్య మంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ నేత మనీష్ సిసోడియాకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. అవినీతి, మనీలాండరింగ్ కేసుల్లో సిసోడియాకు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ మేరకు బెయిల్ కోసం ఆయన దాఖలు చేసిన పిటిషన్లను ధర్మాసనం కొట్టేసింది. గతంలో సిసోడియా దాఖలు చేసిన రెండు వేర్వేరు బెయిల్ దరఖాస్తులపై అక్టోబర్ 17న తీర్పును రిజర్వ్ చేసిన న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, ఎస్వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం.. తాజాగా తీర్పును వెలువరించింది. ఈ కేసుకు సంబంధించిన కొన్ని ఆధారాలను ఈడీ తమకు అందించినట్లు కోర్టు తెలిపింది. లిక్కర్ స్కామ్‌లో రూ.338 కోట్ల నగదు బదిలీకి సంబంధించి ఈడీ కొన్ని ఆధారాలను చూపించినట్లు దేశ అత్యున్నత న్యాయస్థానం వెల్లడించింది. ఇక ఈ లిక్కర్ స్కామ్ కేసులో విచారణను పూర్తి చేసేందుకు ఈడీకి సుప్రీంకోర్టు 6 నుంచి 8 నెలల సమయం ఇచ్చింది. విచారణ నెమ్మదిగా సాగితే.. మూడు నెలల్లోపు సిసోడియా మళ్లీ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు అర్హత పొందుతారని సుప్రీం పేర్కొంది.

## ఎన్నికల్లో పోటీకి దూరంగా టిజెఎస్

- కాంగ్రెస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తాం
- కోదండరామ్‌తో రేవంత్, ఠాక్రేల భేటీ


హైదరాబాద్,అక్టోబర్30 : వచ్చే ఎన్నికల్లో పోటీకి తెలంగాణ జనసమితి దూరంగా ఉండనుంది. ఈ మేరకు ఆ పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాలని ఆయన నిర్ణయం తీసుకున్నారు. నాంపల్లిలోని తెలంగాణ జనసమితి కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మాణిక్‌రావు ఠాక్రే తదితరులు కోదండరాంను కలిసి మద్దతు కోరారు. ఈ నేపథ్యంలో కోదండరామ్ తన నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ తరఫున కోదండరామ్ మద్దతు కోరామన్నారు. కేసీఆర్ నుంచి తెలంగాణ విముక్తికి కలిసి పనిచేయాలని ఆయనకు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. కాంగ్రెస్- తెలంగాణ జనసమితి సమన్వయ కమిటీ ఏర్పాటు చేసుకుని ముందుకు వెళ్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ జనసమితిని ప్రభుత్వంలో భాగస్వామ్యం చేస్తామని మిగతా 3లో..



## అటు సస్పెన్షన్ ఇటు

# రాజీనామా

### కరీంనగర్ బీజేపీ లో రాజకీయ చదరంగం



కరీంనగర్ అక్టోబరు 30 (ప్రజా మంటలు) : కరీంనగర్ బీజేపీలో అనుకొని పరిణామాలు నెలకొన్నాయి. . ఒతకాలంలో పార్టీలో కొనసాగిన నాయకులపై సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వెలువడిన వెంటనే ఆ నాయకుల రాజీనామాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇది కరీంనగర్ బీజేపీలో ఏం జరుగుతుందోనన్న చర్చకు దారి తీసింది.

### సస్పెన్షన్ లేఖ వాట్సాప్‌లో :

కరీంనగర్ బీజేపీకి చెందిన కార్పోరేటర్లు మర్రి భావన, కచ్చు రవి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి సతీష్ లు పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించి, క్రమశిక్షణారాహిత్యానికి పాల్పుడతున్నారని సస్పెండ్ చేశామని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ప్రకటన విడుదల చేశారు. వీరి సస్పెన్షన్ వెంటనే అమల్లోకి వస్తుందని, వారం రోజుల్లోగా వీరు తమ ప్రవర్తనపై రాష్ట్ర పార్టీకి వివరణ ఇవ్వాలని కూడా అందులో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులను, సోమవారం సాయంత్రం 5.25 నిమిషాల ప్రాంతంలో కరీంనగర్ బీజేపీ నాయకుల మీడియా గ్రూపుల్లో షేర్ చేశారు. మిగతా 3లో..

## దరువు ఎల్లన్న గొంతును, శక్తిని వృథా కానివ్వం


- సముచిత గౌరవం కల్పిస్తాం : మంత్రి కేటీఆర్

హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీలో చేరిన విద్యార్థి ఉద్యమ నాయకుడు దరువు ఎల్లన్నకు మాటిస్తున్నా.. నీ గొంతును, శక్తిని వృథా కానివ్వం. తప్పకుండా తెలంగాణ కోసం నీ సేవలను బ్రహ్మాండగా ఉపయోగించుకుంటాం. నీకు వయసు, అనుభవం, చిత్తశుద్ధి ఉంది. ఉద్యమంలో పని చేసిన ఘనమైన నేపథ్యం ఉంది. కాబట్టి ఎల్లన్నకు సముచితమైన గౌరవం ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటాను అని కేటీఆర్ స్పష్టం చేశారు. దరువు ఎల్లన్న బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఉద్యమ కారులకు, విద్యార్థి ఉద్యమ నాయకులకు బీఆర్ఎస్ పార్టీ కొంత మేర న్యాయం చేసింది.. ఇంకా చేయాలని దరువు ఎల్లన్న అన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే పదవుల నుంచి మొదలుకుంటే.. ఎంపీపీలు, జడ్పీటీసీల వరకు ఉద్యమకారులకు అవకాశం కల్పించాం. ద్యార్థి ఉద్యమ నాయకులు, కళాకారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఎన్నో వర్గాల నుంచి ఉద్యమంలో పని చేసని వారికి న్యాయం చేసే ప్రయత్నం చేశాం. బాల్క సుమన్ ఎంపీ, ఎమ్మెల్యేగా ఎన్నికై, ప్రభుత్వ విప్‌గా ఉన్నారు. గ్యాదరి కిశోర్ ఎమ్మెల్యేగా ఉన్నారు. బొంతు రామ్మోహన్ మేయర్‌గా, ఎర్రోళ్ల శ్రీనివాస్, క్రిశాంక్, దూదిమెట్ల బాలరాజు, డాక్టర్ ఆంజనేయ గౌడ్ వంటి వారికి కార్పొరేషన్ల చైర్మన్‌లుగా నియమించాం. కళాకారుల విషయానికి వస్తే.. రసమయి బాలకిషన్‌ను ఎమ్మెల్యేగా చేసి, సాంస్కృతి సారథి చైర్మన్‌గా, గోరెటి వెంకన్నను ఎమ్మెల్సీగా నియమించాం. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా.. ఉద్యమంలో కష్టపడ్డ కళాకారులందర్నీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, పే స్కేలు అమలు చేస్తున్నాం. గాయకుడు సాయిచంద్ భార్యకు రజనీకి కార్పొరేషన్ చైర్మన్ పదవి,



కోటిన్నర ఇచ్చి ఆదుకున్నాం. ఏపూరి సోమన్న మళ్లీ తిరిగి కేసీఆర్ నాయకత్వంలో చేరారు. ఉద్యోగ సంఘం నాయకుడిగా ఉన్న శ్రీనివాస్ గౌడ్‌ను మంత్రిని చేశాం. స్వామిగౌడ్‌ను ఎమ్మెల్సీ చేశాం. ఇలా ఎంతో మందికి గౌరవం కల్పించాం. కేసీఆర్ నాయకత్వం వల్లే ఇది సాధ్యమైంది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ప్రజానాడి



## దొంగ చేతిలో కాంగ్రెస్ బందీ

వివరాలు 2లో..

## స్వరాష్ట్రంలో సిరులు కురిపిస్తున్న సింగరేణి

వివరాలు 2లో..

## తెలంగాణకు పట్టిన చీడపీడ వదలాలి

- కోదండరామ్ సహకారం అవసరం
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి
- టీజేఎస్ కార్యాలయంలో కోదండరాంతో సమావేశం

హైదరాబాద్,అక్టోబర్30 : శాసనసభ ఎన్నికల్లో విజయ పతాకం ఎగురవేసేందుకు ప్రధాన పార్టీలన్నీ ప్రచార జోరు ప్రదర్శిస్తున్నాయి. ఎన్నికల వ్యవధి సరిగా నెల రోజులు ఉండే సరికి..చేరికలను ఆహ్వానిస్తూ మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నాయి. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఒక మెట్టు ఎక్కువనే చెప్పవచ్చు. నిన్నటి వరకు వామపక్షాలతో.. తాజాగా టీజేఎస్ పార్టీతో పొత్తులు పర్వాన్ని సాగిస్తోంది.



అందినకాడికి సమన్వయం చేసుకుంటూ.. ముందుకు సాగుతోంది. ఎన్నికల బరిలో అభ్యర్థుల ప్రకటనలో మిగతా 2లో..

# మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గెలుపు ఖాయం



మహబూబ్‌నగర్,అక్టోబర్30 : గత 10 ఏళ్లలో మహబూబ్‌నగర్ నియోజక వర్గాన్ని ఊహించని విధంగా అభివృద్ధి చేసిన మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఈ ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అన్నారు. ఆదివారం మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఎర్ర శేఖర్..సోమవారం మహబూబ్‌నగర్‌లో ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. 'మారుతున్న మహబూబ్ నగర్ ముఖచిత్రం' పేరిట నియోజకవర్గ అభివృద్ధిపై రచించిన పుస్తకాన్ని మంత్రి శేఖర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..అభివృద్ధికి చిరునామా ఆయన మంత్రి శ్రీనివాస్ గౌడ్ మరోసారి ఘన విజయం సాధించేందుకు, అభివృద్ధికి పట్టం కట్టేందుకు ప్రజలంతా తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. అందుకు తామంతా కృషి చేస్తామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని స్పష్టం చేశారు. కండ్లముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసి కారుగుర్తుకు ఓటెయ్యాలన్నారు.

# దయాకర్‌రావుకు పెరుగుతున్న మద్దతు




వరంగల్,అక్టోబర్30 : మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు వివిధ వర్గాల నుంచి మద్దతు వెల్లువలా కొనసాగుతున్నది. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై అన్ని వర్గాల ప్రజలకు మంత్రికి మద్దతు పలుకుతున్నారు. తాజాగా జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నామినేషన్ ఖర్చుల నిమిత్తం పర్వతగిరి మండలానికి చెందిన పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు 10 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. సోమవారం వారు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని కలిసి ఆ మొత్తాన్ని అందజేశారు. అలాగే మంత్రికి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# సర్వేలన్నీ బిఆర్ఎస్ వైపే

## రాజ్‌నీతి సర్వేలో బిఆర్ఎస్‌కే అనుకూలం

## 77 స్థానాలు వస్తాయని సర్వేలో వెల్లడి



హైదరాబాద్,అక్టోబర్30 : తెలంగాణలో బీఆర్ఎస్ జైత్రయాత్ర కొనసాగుతుందని సర్వేలన్నీ స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్రంలో జరుగనున్న ఎన్నికల్లో గులాబీ పార్టీ హ్యాట్రిక్ పక్కా అని వెల్లడిస్తున్నాయి. సీఎం కేసీఆర్ నాయకత్వానికే ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని పేర్కొంటున్నాయి. కేసీఆరే పాలనే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని ప్రజలు భావిస్తున్నారని ఇప్పటికే ఇండియా టీవీ, మిషన్ చాణక్య, ఎన్‌పీఐ, ఈఎన్ టీవీ వంటి సర్వేలు తేల్చిచెప్పాయి. తాజాగా రాజ్‌నీతి సర్వేలో బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని తేలింది. బీఆర్ఎస్ పార్టీకి 77 సీట్లు వస్తాయని సర్వేలో వెల్లడైంది. ఉచితాలంటూ ఊదరగొడుతున్న కాంగ్రెస్ 29 సీట్లకే పరిమితం కానుంది. ఇక బీజేపీ 6 స్థానాలతో మరోసారి సింగిల్ డిజిట్‌కే పరిమితం కానుంది. బీఎస్పీ అసలు ఖాతాయే తెరిచే అవకాశం లేదని తేలింది. అక్టోబర్ 28 వరకు ప్రజాభిప్రాయాన్ని సేకరించిన రాజ్‌నీతి.. సర్వే ఫలితాలను సోమవారం ఉదయం విడుదల చేసింది. హైదరాబాద్‌లోని ఏడు స్థానాలు మినహా రాష్ట్రంలోని 112 నియోజకవర్గాల్లో ఈ సర్వేని నిర్వహించింది. ఓట్ల శాతం పరంగా చూస్తే బీఆర్ఎస్‌కు 43.35 శాతం ఓట్లు పోలవుతాయని అందులో వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో కారు పార్టీకి 50 శాతం ఓట్లు రానుండగా, పట్టణ ప్రాంతాల్లో 42 శాతం ఓట్లు వస్తాయని తేలిపింది. ఇక వయస్సుల వారీగా చూస్తే.. 30 ఏండ్ల లోపు వయస్సు ఉన్న ఓటర్లలో 38 శాతం మంది బీఆర్ఎస్‌కు మద్దతు తెలపగా, 31 నుంచి 40 ఏండ్లలోపువారు 40 శాతం, 41-50 ఏండ్ల వయస్కులు 48 శాతం, 51-60 ఏండ్ల వయస్కులు 50 శాతం, 61 ఏండ్లు పైబడినవారు 51 శాతం మంది తాము కేసీఆర్‌కే జై కొడతామని స్పష్టం చేశారు.

# ప్రజలకు కావల్సిన చేస్తే వారి గుండెల్లో నిలుస్తారు : మంత్రి నిరంజన్‌రెడ్డి



వనపర్తి,అక్టోబర్30: ప్రజలకు ఏం కావాలో గ్రహించి అభివృద్ధి పనులు చేసుకుంటూ పోతే ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నానని, వనపర్తి పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టానని, దేశంలో వ్యవసాయిక జిల్లాగా వనపర్తిని అగ్రస్థానంలో ఉంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని తెలిపారు. సోమవారం బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 మంది యువకులు, మహిళలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు ఏం కావాలి ఏం చేయాలో ముందు చూపుతో ప్రణాళికలను సిద్ధం చేసుకుని పనులు చేయడం వల్లనే అభివృద్ధి మీ ముందర కనిపిస్తుందని, మాటలు చెప్పడం రాదు.. పని చేయడం నా పని అని వివరించారు. చేయాలన్న సంకల్పం ఉంటే వనపర్తి అభివృద్ధి ఇంత వేగంగా అభివృద్ధి చేయవచ్చని చేసి చూపించానని మంత్రి గుర్తు చేశారు. పాత కొత్త నాయకులు అందరు కలిసి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, కౌన్సిలర్లు బండారు కృష్ణ, కో అప్షన్ సభ్యులు ఇమ్రాన్, మండల యువజన సంఘం అధ్యక్షుడు చిట్యాల రాము, మునికుమార్, బాలరాజు, రామస్వామి, బొడ్డుపల్లి సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు పట్టిన చీడపీడ వదలాలి

(మొదటిపేజీ తరువాయి)

ఒక మెట్టు తక్కువగా ఉన్న కాంగ్రెస్.. అభ్యర్థుల చేరికలు, పార్టీ పొత్తుల విషయంలో మాత్రం దూకుడుగా ఉందనే చెప్పవచ్చు. ఎన్నికల సమయం దగ్గరపడే కొద్దీ ఇతర పార్టీలతో మంతనాలు జరుపుతూ.. అధికార పార్టీని ఇరుకున పెట్టేందుకు అన్ని పార్టీల మద్దతు కూడబెడుతు ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో హైదరాబాద్ నాంపల్లిలోని టీజేఎస్ కార్యాలయంలో తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాంతో.. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి మద్దతు తెలపాలని కోదండరాంను రేవంత్‌రెడ్డి కోరారు. పొత్తులు, సీట్ల సర్దుబాటుపై ఇరువురు చర్చలు జరిపారు. ఇప్పటికే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పనిచేసేందుకు ఇరుపార్టీలు అంగీకరానికి వచ్చాయి. త్వరలోనే ఇరు పార్టీలు సమన్వయ కమిటీ ఏర్పాటు చేసుకుని ముందుకెళ్తాయి. ఈ భేటీ సీట్లు, ఓట్ల కంటే గొప్ప లక్ష్యం కోసం కలిసి పనిచేస్తాయి. తెలంగాణ ఆత్మగౌరవం కోసం కలిసి నడుస్తామని అదేవిధంగా ప్రజాస్వామ్యంలో పార్టీలు పది మందితో కలసి పనిచేస్తాయన్నారు. ప్రజల సహకారంతో పార్టీలు ముందుకు వెళ్తాయని వివరించారు. ఈ శాసనసభ ఎన్నికల ప్రచారంలో కోదండరామ్ కీలకపాత్ర పోషిస్తారని రేవంత్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈమేరకు ఇంతకు ముందే రాహుల్ గాంధీతో ).. కోదండరాం సమావేశమయ్యారు. కాంగ్రెస్‌తో కలిసి పనిచేసేందుకు ఆయన అంగీ కరించారు. ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండనున్నట్లు తెలంగాణ జన సమితి ఇదివరకే ప్రకటి ంచింది. కేసీఆర్‌ను గద్దె దించేందుకు కాంగ్రెస్‌తో కలిసి పనిచేయడానికి నిర్ణయించుకున్నట్లు ఆ పార్టీ అధ్యక్షులు ఆచార్య కోదండరామ్ వెల్లడించారు. అనంతరం కేసీఆర్ నిరంకుశ పాలన అంతం కోసం కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తామని ఆయన తెలిపారు. ప్రజాపరిపాలన కోసం తమ మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఇస్తున్నట్లు స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌లో ముదురుతున్న టిక్కెట్ల రచ్చ



హైదరాబాద్,అక్టోబర్30 : రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా నిలిచిన కాంగ్రెస్‌కు అన్ని కష్టాలు ఎదురవుతున్నాయి. ఈసారి తెలంగాణలో ఎలాగైనా కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం శాయశక్తులా కృషి చేస్తుంది. టి పిసిసి రేవంత్‌రెడ్డి కూడా ప్రతి నియోజకవర్గాల్లో పాదయాత్ర చేస్తూ కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. అయితే ఇంత వరకు బాగానే ఉన్నా ప్రస్తుత పరిస్థితులు మాత్రం అందుకు పూర్తిగా భిన్నంగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించడంలో కొంత వెనుకబడింది. బిఆర్ఎస్ మాత్రం ఒకే సుమారు 100కు పైగా అభ్యర్థులను ప్రకటించి కొన్ని చోట్ల తప్ప ఏకాభిప్రాయంతో ఉన్నది. కానీ కాంగ్రెస్ మాత్రం మొన్నటి కాంగ్రెస్ రెండో విడద అభ్యర్థుల జాబితా వెలువడిన నాటి నుంచి రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు ఆ పార్టీ నాయకులే గుప్పిస్తున్నారు. కొన్ని చోట్ల పార్టీ కోసం పనిచేసిన నాయకులను కాదని వేరే పార్టీ నుంచి వచ్చిన వారికి, ఇంకా చెప్పాలంటే డబ్బులు తీసుకొని టిక్కెట్లు ఇచ్చారని ఆరోపిస్తున్నారు. దీంతో ప్రతిరోజూ ఈ నిరసనలకు కేరాఫ్ గాంధీభవను అడ్డాగా మారింది. దీంతో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ఇది పెద్దతలనొప్పిగా మారింది. ఇది వరకే పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు నేతలంతా కలిసిపనిచేయాలని పిలుపునిచ్చినా కొంతమంది నాయకులు మాత్రం వారి స్వలాభం కోసం పనిచేస్తున్నారని తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఈపరిణామం బిఆర్ఎస్ కొంత కలిసివస్తోంది. తెలంగాణలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బిఆర్ఎస్‌కు ప్రజలు రెండుసార్లు అధికారం ఇచ్చారు. ఈసారి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌కు ఒకసారి అవకాశం ఇద్దామనుకుందామని కొందరు ప్రజలు భావించిన కాంగ్రెస్ తమ స్వయం తప్పిదాల వల్ల అది సాధ్యం అయ్యేటట్లు కనిపించడం లేదు. రెండుసార్లు స్థానిక బిఆర్ఎస్ ఎంఎల్ఎలతో విసిగిపోయిన స్థానిక ప్రజలకు ఈసారి కాంగ్రెస్ నుంచి సరైన అభ్యర్థి, హామీలు ఉంటే వారికే అవకాశం ఇవ్వాలని భావించినా అందుకు కాంగ్రెస్సు నుంచి పెద్దగా ప్రయత్నాల కనిపించడం లేదు. దీంతో మరోసారి బిఆర్ఎస్ అధికారంలోకి రావటానికే ఎక్కువగా అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే కొన్నిచోట్ల బిఆర్ఎస్ ఎంఎల్ఎల పనితీరు, వారి అనుచరుల ఆగడాలపై ప్రజలు మాత్రం తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. దీంతో ఆయా చోట్ల మాత్రం బిఆర్ఎస్‌కు వ్యతిరేక ఫలితాలు వస్తాయనటంలో ఎటువంటి సందేహం లేదు. అయితే ఈసారి కాంగ్రెస్‌కు మాత్రం గతకంటే ఈసారి సీట్లు పెరగవచ్చునే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇంకా ఎక్కువ స్థానాలు కావాలంటే కాంగ్రెస్ నాయకులు ఏకతాటిపైకి వచ్చి ప్రజలకు పూర్తి విశ్వాసాన్ని కల్పించాలి. ఇప్పుడు అమలు అవుతున్న పథకాల స్థానంలో ఆరు గ్యారంటీలతోపాటు మరికొన్ని పథకాలను తీసుకవస్తే కాంగ్రెస్ గెలిచే అవకాశాలు ఉంటాయి. లేకపోతే బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుంది. ఎందుకంటే స్థానిక ఎంఎల్ఎలపై ఎంత వ్యతిరేకత ఉన్నా బిఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చివరికు ఆ పార్టీని అధికారంలోకి తీసుకవస్తాయి. మొత్తం మీద కాంగ్రెస్‌వైపు గాలి వీస్తున్న ఆపార్టీ విధానాలు, స్వార్థ ప్రయోజనాలను, నాయకుల పనితీరు, విమర్శలు, ఏకాభిప్రాయాలు ఇలా చాలా అడ్డంకులు మూలన ఆ పార్టీకి ఈసారి కూడా ఎదురీత తప్పదు.

# స్వరాష్ట్రంలో సిరులు కురిపిస్తున్న సింగరేణి

## అభివృద్ధి పరుగులు పెడుతున్న కొత్తగూడెం



కొత్తగూడెం, అక్టోబర్30 : సింగరేణి సిగలో విరజిమ్మిన సెగలు తెలంగాణ ఉద్యమ వేడిని పెంచాయి. తొడలు విరిచి గనులు తొలిచే కార్మికులంతా ముక్తకంఠంతో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ఎలుగెత్తి చాటారు. తెలంగాణ ఏర్పాటయ్యాక బొగ్గుబాయిలో యేటా సంబురాలే. యేటకేడూ రెట్టించిన బోనసులే! కొత్తగూడెం పరిధిలోని సింగరేణితోపాటు నియోజకవర్గంలోని పల్లెలన్నీ అభివృద్ధితోపాటు సంక్షేమాన్నీ బోనస్‌గా అందుకుంటున్నాయి. కొత్తగూడెం నియోజకవర్గం 1978లో ఆవిర్భవించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తొలిసారిగా 2014లో టీఆర్ఎస్ గులాబీ జెండా ఎగిరింది. కొత్తగూడెం నియోజకవర్గ టీఆర్ఎస్ ఎమ్మెల్యేగా జలగం వెంకటరావు విజయఢంకా మోగించి చరిత్రను తిరగరాశారు. 2018లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన వనమా వెంకటేశ్వరరావు, అప్పటి టీఆర్ఎస్ అభ్యర్థి జలగం వెంకటరావుపై విజయం సాధించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధిని చూసి వనమా వెంకటేశ్వరరావు టీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నాలుగేండ్లలో నియోజకవర్గ రూపురేఖలు మార్చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పాటైన తర్వాత ప్రభుత్వం కొత్త కలెక్టరేట్ భవనాన్ని నిర్మించింది. ముర్రేడు వాగు రిటెయినింగ్ వాల్‌కు రూ.36 కోట్ల నిధులు మంజూరు చేయించారు. పాల్వంచ దవాఖానను 50 నుంచి 100 పడకలకు అప్‌గ్రేడ్ చేశారు. రూ. 3 వేల కోట్లతో రహదా రులు, డ్రెయిన్లు, చెక్‌డ్యాంలు, సెంట్రల్ లైటింగ్, మున్సిపాలిటీల్లో డివైడర్లు నిర్మించారు. కొత్త గ్రామపంచాయతీలకు భవనాలతో పాటు మున్సిపల్ పరిధిలో పేద కుటుంబాలకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. 2018 నుంచి ఇప్పటి వరకు 55 మంది రైతులు మృతి చెందగా వారి కుటుంబాలకు రూ. 25.25 కోట్లు పరిహారాన్ని అందజేశారు. రైతువేది కలు, పల్లెప్రకృతి వనాలు, కొత్త జీపీ భవనాలు, శ్మశానవాటికలు, డంపింగ్ యార్డులు, పంట కల్లాలను అందుబాటులోకి తెచ్చారు. కొత్త మండలాలకు కొత్త పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. చరిత్రలో నిలిచి పోయేలా 55 వేల మంది పోడు రైతులకు పట్టాలు ఇచ్చారు.ప్రభుత్వం జిల్లాకు మెడికల్ కాలేజీతో పాటు నర్సింగ్ కాలేజీని మంజూరు చేసింది. కొత్తగూడెం ఏరియా దవాఖానను జిల్లా ఆసుపత్రిగా మార్చింది. రామవరంలో వంద పడకలతో మాతాశిశు ఆరోగ్య కేంద్రా న్ని ఏర్పాటు చేసింది. కొత్తగూడెంలో డయాలసిస్ కేంద్రాన్ని నెలకొల్పడంతో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఊరటనిస్తున్నది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ వనమా వెంకటేశ్వరరావు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మూడు మండలాలజడ్పీటీసీలు, నాలుగు మండలాల ఎంపీపీలు, సర్పంచ్‌లు, జడ్పీ చైర్మన్ కూడా బీఆర్ఎస్ వారే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్ష పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. దీంతో బీఆర్ఎస్ గ్రాఫ్ భారీ గా పెరిగిపోయింది. నల్లనేలపై మరోమారు గులాబీ జెండా రెపరెపలాడనున్నది.

# కొత్త ప్రభాకర్‌రెడ్డి దాడి

## పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత



సిద్దిపేట,అక్టోబర్30 : దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం చేసిన నిందితునిపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు. దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న ప్రభాకర్ రెడ్డిపై మిరుదొడ్డి మండలం పెద్ద చెప్యాల గ్రామానికి చెందిన గడ్డం రాజు (38) అనే వ్యక్తి కత్తితో దాడి చేశాడు. దీంతో ప్రభాకర్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న ప్రభాకర్ రెడ్డిని ప్రాథమిక చికిత్స నిమిత్తం గజ్వేల్ దవాఖానకు తరలించామని, అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించినట్లు సీపీ తెలిపారు.

# కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం

సిద్దిపేట,అక్టోబర్30 : దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం జరిగింది. ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న ప్రభాకర్ రెడ్డిపై ఓ గుర్తు తెలియని వ్యక్తి కత్తితో దాడి చేశాడు. దీంతో ప్రభాకర్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తప్రసావంతో బాధపడుతున్న ప్రభాకర్ రెడ్డిని చికిత్స నిమిత్తం గజ్వేల్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన దౌల్లాబాద్ మండలం సూరంపల్లిలో సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది.

# దాడికి నాకు సంబంధం లేదు

## నాపై బురదజల్లే ప్రయత్నం జరుగుతోంది

హైదరాబాద్,అక్టోబర్30 : ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడికి తానే కారణమని జరుగుతోన్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని ఎమ్మెల్యే రఘునందన్‌రావు పేర్కొన్నారు. అనవసరంగా తనపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ సోషల్ మీడియాలో తప్పుడు పోస్టింగ్‌లు పెట్టి, తప్పుడు ప్రచారాలు చేసి.. బట్టకాల్చి తన మీద పడేయాలని చూస్తున్నారన్న ఆయన.. పోలీసులు విచారణ చేస్తున్నారని, నిజానిజాలు తెలుస్తాయని స్పష్టం చేశారు. ఈ ఘటనతో తనకు గానీ, తమ పార్టీకి గానీ ఎలాంటి సంబంధం లేదన్నారు. దాడికి తానే కారణమని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని కొట్టిపారేశారు. అనవసరంగా తనపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలోనే తప్పు చేసిన వాళ్లు తమ పార్టీ కార్యకర్తలైతే స్వయంగా తానే తీసుకొచ్చి పోలీసులకు అప్పగిస్తానన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియాలో తప్పుడు పోస్టింగ్‌లు పెట్టి, తప్పుడు ప్రచారాలు చేసి.. బట్టకాల్చి తమ మీద పడేయాలని చూస్తు న్నారన్న ఆయన.. నెట్టింట వచ్చే వార్తలను కార్యకర్తలు నమ్మవద్దని సూచించారు. ఈ క్రమంలోనే నిందితుడు వీ90 రిపోర్టర్ అని ఓ వెబ్‌సైట్‌లో ఉందని చెప్పారు. ఫేస్‌బుక్ పేజీలో కాంగ్రెస్ నేతలతో ఉన్న ఫొటోలు ఉన్నాయని.. నిందితుడు ఏ పార్టీ వ్యక్తో సీపీ చెప్పి ఉంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. దళితబంధు రాలేదని ఆవేదనలో నిందితుడు దాడికి పాల్పడ్డాడని కొన్ని మీడియాల్లో వచ్చిందని రఘునందన్?రావు తెలిపారు. పోలీసులు విచారణ చేస్తున్నారని.. నిజానిజాలు తెలుస్తాయని స్పష్టం చేశారు.

# దొంగ చేతిలో కాంగ్రెస్ పార్టీ బందీ

## మాజీ ఎంఎల్ఎ విష్ణువర్ధన్‌రెడ్డితో మంత్రి హరీశ్‌రావు భేటీ



హైదరాబాద్,అక్టోబర్30 : ఓటుకు నోటు కేసు దొంగ చేతిలో కాంగ్రెస్ పార్టీ బందీ అయిందని మంత్రి హరీశ్ రావు విమర్శించారు. డబ్బులకు సీట్లు అమ్ముకుంటున్నారని ఆ పార్టీ నేతలే విమర్శిస్తున్నారని చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డితో మంత్రి హరీశ్‌రావు భేటీ అయ్యారు. ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో ఆయన పార్టీలో చేరడానికి ఓకే చెప్పారు. అనంతరం ఇరువురు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ కొన్ని ముఠాల చేతిలోకి వెళ్లిందని విష్ణు బాధపడ్డారని మంత్రి హరీశ్ రావు చెప్పారు. తెలంగాణ ఉద్యమంతో ఆయనకు అవినాభావ సంబంధం ఉందన్నారు. తెలంగాణ కోసం నిలబడ్డ ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌లో చేరేందుకు అంగీకరించారని, ఆయనకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. విష్ణు, తాను అసెంబ్లీలో కలిసి పనిచేశామన్నారు. తెలంగాణ హక్కుల కోసం దివంగత పీజేఆర్ పనిచేశారని చెప్పారు. ఆయన కార్మిక, పేదల నాయకుడని పేర్కొన్నారు. ఒకప్పుడు హైదరాబాద్ అంటే పీజేఆర్.. పీజేఆర్ అంటే కాంగ్రెస్ అన్నట్లుగా ఉండేదని తెలిపారు. సీఎల్పీ పదవికి పీజేఆర్ వన్నె తెచ్చారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో ఈ పరిస్థితి వస్తదని ఎప్పుడూ అనుకోలేదని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్‌లో గాంధీ భవన్‌ను అమ్మే పరిస్థితి ఉందని విమర్శించారు. త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలో చేరుతామన్నారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు టికెట్ల కేటాయింపు వ్యవహారంపై కాంగ్రెస్‌లో చిచ్చు రేపింది. గత కొన్నేండ్లుగా పార్టీకోసం పనిచేస్తున్నప్పటికీ టికెట్లు దక్కకపోవడంతో పలువురు కీలక నేతలు ఆ పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ బీఆర్ఎస్‌లో చేరారు. సీనియర్ నేత, మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి, జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. గత రాత్రి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన విషయం తెలిసిందే.

# రైతులు కర్నాటకలో కరెంటు లేక చచ్చిపోతమంటున్నారు

## ఈ కాంగ్రెస్ నాయకులాకా మనం ఓట్టేసేది

## కష్టాలు, కన్నీళ్లకు కేరాఫ్ కాంగ్రెస్ : సిఎం కెసిఆర్



జుక్కల్,అక్టోబర్30 : కర్ణాటకలో కరెంటు సరిపోక రైతులు పురుగుల మందు తాగి చచ్చిపోతమంటున్నరని సీఎం కేసీఆర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జుక్కల్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం ప్రసంగించారు. జుక్కల్ నియోజకవర్గం కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతాలు కలిసే చోట ఉన్నదని, కర్ణాటకలో ఏం జరుగుతున్నదో, మహారాష్ట్రంలో ఏం గతి ఉన్నదో మీకందరికీ తెలుసని సీఎం సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మహారాష్ట్రకు ముంబై సిటీ ఉన్నదని, అది హైదరాబాద్ కంటే పెద్దదని అన్నారు. అయినప్పటికీ అక్కడ నిత్యం 8 నుంచి 11 మంది రైతులు చనిపోతున్నారని సీఎం విమర్శించారు. ఆ రెండు రాష్ట్రాల్లో రైతులను పట్టించుకునే నాథుడే లేడని చెప్పారు. కర్ణాటకలో కరెంటు కొరతపై సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. 'కర్ణాటకలో 24 గంటల కరెంటు ఇస్తమని కాంగ్రెస్ ఓట్లు వేయించుకున్నది. తీరా ప్రజలు గెలిపించినంక 5 గంటలే కరెంటే ఇస్తున్నరు. దాంతో రైతులు గోస పడుతున్నరు. కరెంటు లేక పంటలకు నీళ్లు చాలడం లేదని రైతులు పురుగుల మందు తాగి చచ్చిపోతమంటున్నరు. నిన్న కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలంగాణకు వచ్చి మేం మా రాష్ట్రంలో 5 గంటల కరెంటు ఇస్తున్నం గప్పాలు చెప్పిండు. కావాలంటే మీరు వచ్చి సూడుండ్రి బస్సులు పెడతం అన్నడు. దిక్కుమాలినోడా మేం 24 గంటల కరెంటు ఇస్తుంటే మీ 5 గంటల కరెంటు సూడనీకి మేమెందుకు రావాలె అన్నం' అని తెలిపారు. 'దేశంలో 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే. ప్రధాని నరేంద్రమోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా 24 గంటల కరెంటు లేదు. తెలంగాణలో కాంగ్రెస్ మాజీ పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత పీసీసీ అధ్యక్షుడు లెస్స మాట్లాడుతున్నరు. రైతుబంధు పథకం వద్దు అంటున్నరు. ప్రజాధనం వృథా అయితున్నది అంటున్నరు. వాస్తవానికి రైతుబంధుతో రైతులకు పెట్టుబడి సాయం అందుతున్నది. పెట్టుబడి కోసం బ్యాంకుల చుట్టూ తిరిగి లోన్‌లు తెచ్చుకునే దుస్థితి తప్పింది. రైతు బీమా పథకం కూడా రైతు కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్నది. రైతు మరణిస్తే రూ.5 లక్షల బీమా ఇస్తున్నం. ఆ రైతు కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నం. పంట రుణాలు మాఫీ చేశాం. కాంగ్రెస్, బీజేపీ కుయుక్తులవల్ల ఇంకా కొందరికి పంట రుణాలు మాఫీ కాలేదు. ఎన్నికల తర్వాత వాళ్ల రుణాలు కూడా మాఫీ అయితయ్. ఇందులో ఏం ఫికర్ అక్కర్లేదు' అని సీఎం చెప్పారు.జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, ఎంపీ బీబీ పాటిల్ మంచి వారు.. సౌమ్యులు, కక్ష రాజకీయాలు చేసేవారు కాదు అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. హన్మంత్ షిండేను భారీ మెజార్టీతో గెలిపించాలని జుక్కల్ నియోజకవర్గ ప్రజలకు సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. జుక్కల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. గతంలో ఎమ్మెల్యేలు హైదరాబాద్‌లో ఉండేవారని కేసీఆర్ గుర్తు చేశారు. ప్రజల మధ్యలో ఉండి ప్రజల బాధలు వినేవారు హన్మంత్ షిండే. నెలకు 25 రోజుల నియోజకవర్గంలో ఉంటారు. అన్ని పనులు చేసే వ్యక్తి. భారీ మెజార్టీతో షిండేను గెలిపించాలని కోరుతున్నాను. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. ఇంకా అడిగారు. ఎన్నికల తర్వాత అవన్నీ మంజూరు చేయిస్తాను.

## ఎన్నికల్లో పోటీకి దూరంగా టిజెఎస్

(మొదటిపేజీ తరువాయి)

హామీ ఇచ్చారు.తమ ఫోన్లు హ్యాక్ చేస్తున్నారని రేవంత్ అన్నారు. కాంగ్రెస్‌కు సహకరించకుండా తమ బంధువులు, మిత్రులను మంత్రి కేటీఆర్ బెదిరిస్తున్నారని ఆరోపించారు.కోదండరామ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌తో కలిసి పనిచేసేందుకు అంగీకారం తెలిపామన్నారు. నవతెలంగాణ నిర్మాణ ప్రాతిపదికన మద్దతు తెలిపామని చెప్పారు. ఇరుపార్టీలతో సమన్వయ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తెలంగాణ జనసమితి తరఫున ఆరు అంశాలను కాంగ్రెస్ పార్టీ ముందు పెట్టామని చెప్పారు. నాణ్యమైన విద్య, వైద్యం, రైతుల భూముల రక్షణ, ప్రజాస్వామ్య పాలన, ఉద్యమకారుల సంక్షేమ కోసం బోర్డు ఏర్పాటు, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు అండగా ఉండాలని కోరామన్నారు.

## అటు సస్పెన్షన్ ఇటు రాజీనామా

(మొదటిపేజీ తరువాయి)

### ఉదయమే రాజీనామా చేశాం..

అయితే ఈ లేఖ విడుదలైన కొద్దిసేపట్లోనే కరీంనగర్ బీజేపీ కార్పోరేటర్లు మర్రి భావన, కచ్చు రవి, బీజేవైఎం నేత మర్రి సతీష్ లు పార్టీకి రాజీనామా చేస్తున్నట్టుగా ఓ ప్రకటన విడుదల చేశారు. వీరు సోమవారం ఉదయం 10 గంటల ప్రాంతంలోనే ఈ ప్రకటన విడుదల చేశామని పేర్కొనడంతో పాటు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ గత నాలుగున్నరేళ్లుగా కరీంనగర్ ప్రజలకు దూరంగా ఉంటున్నారని, ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రయత్నించ కుండా, ఎన్నకున్న ప్రజలకు ద్రోహం చేశారని ఆరోపించారు. కరీంనగర్ ప్రజల నుండి ఛీత్కారాలను ఎదుర్కొవడం జరుగుతున్నదని, డివిజన్లలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఎన్నోసార్లు ఎంపీ బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకవెళ్లినా ఎలాంటి సహకారం ఇవ్వటం లేదన్నారు. దానివల్ల తమను ఎన్నకున్న డివిజన్ ప్రజలకు సరైన న్యాయం చేయలేకపోతున్నామని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల శ్రద్ధ లేని, ప్రజలకు అందుబాటులో లేని బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో పనిచేయలేక బీజేపీకి రాజీనామా చేస్తున్నామని వివరించారు.

### ఎన్నికలకు ముందు..

ఇప్పటికే కరీంనగర్ కార్పోరేషన్ లో ప్రాతినిథ్యం వహిస్తున్న పలువురు కార్పోరేటర్లు బీజేపీని వీడగా తాజాగా మరో ఇద్దరిపై సస్పెన్షన్ వేటు వేస్తున్నట్టు ప్రకటన వెలువడడం, ఆ తరువాత వారు రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించడం గమనార్హం. మరో నెల రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కరీంనగర్ బీజేపీలో నెలకొన్న ఈ పరిణామాలపై సర్వత్రా చర్చనీ యాంశంగా మారింది.ఈఎన్నికల్లోబీజేపీ గెలిచే అవకాశాలు ఉన్న స్థానాల్లో కరీంనగర్ కూడా ఉండగా, ఇక్కడి పార్టీలోనే సస్పెన్షన్లు, రాజీనామాల పర్వం తెరపైకి రావడం సంచలనంగా మారింది.

## పాలేరు ఎన్నికల బరిలో వైఎస్ షర్మిల

(మొదటిపేజీ తరువాయి)

అంతేకాదు నామినేషన్ వేయడానికి ముహూర్తం కూడా ఖరారు చేసుకున్నారు. నవంబర్ 4న షర్మిల పాలేరు నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు చేయనున్నారు.నవంబర్ 1 నుంచి నియోజకవర్గంలో షర్మిల ఎన్నికల ప్రచారం చేస్తారని చెప్పారు ఆపార్టీనేతలు. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై పలు విమర్శలు చేశారు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధికార ప్రతినిధి పిట్టా రామిరెడ్డి. దీంతో పాలేరులో టఫ్ ఫైట్ కనిపిస్తుంది. మరోవైపు పాలేరు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. బీఆర్ఎస్ తరపు నుంచి ఉపేందర్‌రెడ్డి పోటీలో ఉన్నారు. పాలేరులో పొంగులేటి వర్సెస్ షర్మిల పోరు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. అయితే పొంగులేటి పాలేరు నుంచి పోటీ చేస్తుండటంతో షర్మిల వేరే నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారనే టాక్ నడిచింది. కొడంగల్ నుంచి రేవంత్ రెడ్డిపై షర్మిల పోటీ చేస్తారనే కూడా బలంగా వినిపించాయి. కాని చివరకు గతంలో నిర్ణయించుకున్నట్లుగానే పాలేరు బరిలో నిలుస్తున్నారు షర్మిల. షో నవంబర్ 1నుంచి పాలేరులో ఎన్నిక ప్రచారం జోరందుకోనుంది.

## ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం

సిద్దిపేట,అక్టోబర్30 : బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో అపశ్రుతి చోటుచేసుకుంది. కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం జరిగింది. ఆయన కడుపులో కత్తితో ఓ దుండగుడు కత్తితో పొడిచాడు. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో ఈ ఘటన చోటుచేసుకుంది. గాయపడిన ప్రభాకర్‌రెడ్డిని గజ్వేల్‌లోని ఆస్పత్రికి తరలించారు. ప్రచారం చేస్తూ సూరంపల్లిలో పాస్టర్ కుటుంబాన్ని ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. పరామర్శించిన తర్వాత వారి ఇంటి నుంచి బయటకు వస్తున్న ప్రభాకర్ రెడ్డితో ఓ వ్యక్తి కరచాలనం చేసేందుకు వచ్చినట్లుగా చేయి చాపుతూ వచ్చి అకస్మాత్తుగా .. కడుపులో కత్తితో పొడిచాడు. వెంటనే ఆయన పక్కనున్న బీఆర్ఎస్ కార్యకర్తలు సదరు వ్యక్తిని పారిపోకుండా పట్టుకున్నారు. మరికొందరు వెంటనే ప్రభాకర్ రెడ్డిని ఆస్పత్రికి తరలించారు. మొదటగా గజ్వేల్ ఆస్పత్రికి తరలించగా.. అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స చేసి.. అంబులెన్సులో ప్రభాకర్ రెడ్డిని సికింద్రాబాద్ యశోదకు తరలిస్తున్నారు. కత్తితో దాడి చేసిన వ్యక్తిని రాజుగా పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఆ వ్యక్తి ఎంపీపై ఎందుకు దాడి చేశాడో తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. నారాయణఖేడ్ సభకు వెళ్తుండగా మంత్రి హరీశ్ రావు కు ఈ సమాచారం అందింది. సమాచారం అందుకున్న ఆయన నారాయణఖేడ్‌కు వెళ్లకుండానే వెంటనే గజ్వేల్ ఆస్పత్రికి వెళ్లారు. ఎంపీ ఆరోగ్య పరిస్థితిని వైద్యులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి వివరాలు సమర్పించాలని స్థానికుల పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు కొత్తా ప్రభాకర్ రెడ్డిని మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు అబ్?డామన్ పరీక్ష నిర్వహించి.. కత్తి గాటు ఎంత వరకు ఉందో పరిశీలించారు. మరోవైపు మంత్రి హరీశ్ రావు ఆసుపత్రికి చేరుకొని వైద్యులతో మాట్లాడారు. కార్యకర్తలెవరూ సంయమనం కోల్పోకూడదని.. అందరూ జాగ్రత్తగా ఉండాలని మంత్రి హరీశ్ రావు సూచించారు. గవర్నర్ తమిళి సై, మంత్రి కేటీఆర్ కూడా ఈ ఘటనపై ఆరా తీశారు. ఎంపీపై దాడి జరిగిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నేతలు.. హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి చేరుకుంటున్నారు. అక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆస్పత్రి వద్దకు కార్యకర్తలెవరూ రాకూడదని.. ఎంపీ ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు అప్డేట్స్ తెలియజేస్తామని మంత్రి హరీశ్ రావు కార్యకర్తలకు సూచించారు. బీఆర్?ఎస్? ఎంపీ కొత్త ప్రభాకర్?రెడ్డిపై కత్తితో దాడి ఘటనపై గవర్నర్ విచారం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని వ్యాఖ్యానించిన తమిళిసై.. దర్యాప్తు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించారు. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో మెదక్ ఎంపీ, బీఆర్?ఎస్? దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన కత్తి దాడి ఘటనపై గవర్నర్ తమిళిసై సౌందరరాజన్? స్పందించారు. ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదన్న తమిళిసై.. దర్యాప్తు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే అభ్యర్థుల భద్రతపై దృష్టి సారించాలని పోలీస్? శాఖకు సూచించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగాలని.. ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు. కొత్త ప్రభాకర్?రెడ్డిపై దాడి ఘటనలో దర్యాప్తు చేసి.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎమ్మెల్యే అభ్యర్థుల భద్రతపై పోలీస్? శాఖ దృష్టి సారించాలి. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగాలి. – తమిళిసై సౌందరరాజన్?, గవర్నర్ ఇదిలా ఉండగా.. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని మెరుగైన చికిత్స నిమిత్తం సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మంత్రి హరీశ్?రావు.. యశోద ఆస్పత్రికి చేరుకుని ప్రభాకర్‌రెడ్డిని పరామర్శించారు. ఆయన చికిత్స గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అత్యాధునిక వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నాన్ని మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదన్న ఆయన.. ఘటనను ప్రభుత్వం, బీఆర్?ఎస్ పార్టీ తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. కత్తి పోటుతో ప్రభాకర్‌రెడ్డికి గాయాలయ్యాయని.. మెరుగైన చికిత్స కోసం యశోద ఆస్పత్రికి తరలించామని తెలిపారు.ప్రభాకర్‌రెడ్డి కుటుంబసభ్యులు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఎలాంటి ఆందోళనలకు గురి కావొద్దని సూచించారు. ఎంపీని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ హత్యాయత్నంలో రాజకీయ కుట్ర ఏదైనా ఉందా అనే కోణంలో సమగ్ర దర్యాప్తు జరిపిస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు మంత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నాన్ని తీవ్రం గా ఖండిస్తున్నాం. ఈ ఘటనను ప్రభుత్వం, బీఆర్?ఎస్ పార్టీ తీవ్రంగా పరిగణిస్తోంది. ప్రభాకర్ రెడ్డికి కత్తిపోటుతో కడుపులో గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స అందించేందుకు సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలించాం. ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు, బీఆర్?ఎస్ కేడర్ ఎలాంటి ఆందోళనలకు గురి కావొద్దు. మా నాయకుడిని కంటికి రెప్పలా కాపాడు కుంటాం. ఈ హత్యాయత్నంలో రాజకీయ కుట్ర ఏదైనా ఉందా అనే కోణంలో సమగ్ర దర్యాప్తు జరిపిస్తామని హరీశ్?రావు ప్రకటన చేసారు. దాడులను చూస్తూ ఊరుకోం..: మరో వైపు.. ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడికి నిరసనగా సూరంపల్లిలో ఆ పార్టీ శ్రేణులు రాస్తారోకో, ధర్నా చేపట్టారు. ప్రతిపక్ష పార్టీలు కుట్రలు చేసి.. తమ నాయకుడిపై హత్యాయత్నానికి పాల్పడ్డాయని ఆరోపించారు. దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి హత్యా రాజకీయాలు చేస్తే తాము చూస్తూ ఊరుకోమని.. దాడులను ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం చేసిన నిందితు నిపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎన్నికల వేళ చేరికలకు మాస్టర్ ప్లాన్

- నాగం, విష్ణువర్ధన్‌రెడ్డిలకు ఆహ్వానం
- కాంగ్రెస్‌లో అవమానాలతో బిఆర్ఎస్‌లో చేరిక
- అధినేతలతో నేరుగా చర్చించిన నాగం, విష్ణువర్ధన్ రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్30 : తెలంగాణ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ కొత్త వ్యూహంతో దూసుకెళ్తోంది. ఓ వైపు ముమ్మరంగా ప్రచారం చేస్తూనే, మరో వైపు ఇతర పార్టీల అసంతృప్తులను తమ పార్టీలో చేర్చుకునే దానిపై దృష్టి పెట్టారు. తాజాగా నాగం జనార్దన్ రెడ్డి, మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డిలను పార్టీలోకి చేర్చుకోవడంలో వ్యూహం దాగివుంది. తద్వారా ఆ నేతల బ్యాక్ గ్రౌండ్, వారి రాజకీయ అనుభవం, ఆయా నియోజకవర్గాల్లో ఓటు బ్యాంకు తమకు ఎన్నికల్లో ప్లస్ అవుతుందని భావిస్తున్నారు. సీఎం కేసీఆర్ సహా ఇతర నేతలంతా ప్రచారంలో నిమగ్నమైనప్పటికీ, అసంతృప్తులపై దృష్టి సారిస్తూ వారిని తమ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. తాజాగా, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ టిక్కెట్ దక్కకపోవడంతో హైకమాండ్ పై అసంతృప్తిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డితో సోమవారం మంత్రి హరీష్ రావు భేటీ అయ్యారు. స్వయంగా ఆయన నివాసానికి వెళ్లి బీఆర్ఎస్ లో చేరాలని ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాగా, ఆదివారం విష్ణువర్ధన్ రెడ్డి సీఎం కేసీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలోకి చేరనున్నట్లు తెలుస్తోంది. జంట నగరాల్లో పీజేఆర్ అంటే తెలియని వ్యక్తి ఉండరని, కార్మికులకు, ప్రజలకు ఆయన ఎనలేని సేవలు చేశారని హరీష్ రావు కొనియాడారు. అలాంటి నేత వారసుడికి నేడు కాంగ్రెస్ పార్టీ ఎనలేని అన్యాయం చేసిందని విమర్శించారు. పార్టీలో శ్రమించిన వారికి గుర్తింపు లేకపోవడం వల్లే సీనియర్ నేతలు అసంతృప్తికి గురవతున్నట్లు చెప్పారు. విష్ణువర్ధన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరేందుకు అంగీకరించారని, త్వరలోనే ఆయన గులాబీ కండువా కప్పుకొంటారని పేర్కొన్నారు. నాగం జనార్ధన్ రెడ్డి, విష్ణులకు బీఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఈ పరిస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. కొద్ది రోజులైతే గాంధీ భవన్ నే అమ్మేసే పరిస్థితి వస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ లో కేడర్ బాగానే ఉన్నా, నేతలే అమ్ముడు పోతున్నారని ఆరోపించారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి సరైన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, కాంగ్రెస్ నుంచి జనగాం టికెట్ ఆశించి భంగపడ్డ మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కొమ్మూరి ప్రతాపరెడ్డి కాంగ్రెస్ టికెట్ కేటాయించడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో తనను అవమానించారని, బీసీ నేతలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో ఆయన్ను మంత్రి కేటీఆర్ కలిసి బీఆర్ఎస్‌లో చేరాల్సిందిగా ఆహ్వానించారు. అనంతరం ప్రగతిభవన్‌లో కేసీఆర్‌ను పొన్నాల దంపతులు కలిసి చర్చించిన అనంతరం జనగామ సభలో సీఎం కేసీఆర్ సమక్షంలో పొన్నాల బీఆర్ఎస్ కండువా కప్పుకొన్నారు. పొన్నాల బాటలోనే నాగర్ కర్నూల్ టికెట్ ఆశించి రాకపోవడంతో సీనియర్ నేత నాగం జనార్ధన్ రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. కొత్తగా వచ్చిన వారికే పార్టీ టికెట్ ఇస్తుందని, కష్టపడి పని చేసిన వారికి మొండిచేయి చూపించిందని నాగం మండిపడ్డారు. అనంతరం బీఆర్ఎస్ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ నాగంతో భేటీ అయ్యారు. బీఆర్ఎస్ లోకి రావాలని ఆహ్వానించారు. దీంతో నాగం జనార్ధన్ రెడ్డి త్వరలోనే గులాబీ కండువా కప్పుకొంటారని తెలుస్తోంది.

# ఆగమాగం కావద్దు

(మొదటిపేజీ తరువాయి)

చుడితే.. 2004లో కాంగ్రెస్ పార్టీ పొత్తు కలిసిందని కేసీఆర్ గుర్తు చేశారు. 2004లో కాంగ్రెస్ తెలంగాణకు ధోఖా చేసింది. అప్పుడే తెలంగాణ ఇస్తే బాగా బాగుపడేవాళ్లం. 14 ఏండ్లు పోరాటం చేయాల్సి వచ్చింది. దగా చేశారు. నేనే నడుం కట్టి కేసీఆర్ శవయాత్రనా.. తెలంగాణ జైత్రయాత్రనా అని ప్రకటన చేసి ఆమరణ దీక్ష చేపడితే దిగివచ్చి ప్రకటన చేశారు. మళ్లీ ఇబ్బందులు పెట్టారు. తర్వాత ఉద్యమం చేస్తే దిగివచ్చి తెలంగాణ ఇచ్చారని కేసీఆర్ తెలిపారు. ఒకదాని తర్వాత ఒక సమస్యను పరిష్కారం చేసుకుంటూ వచ్చామని కేసీఆర్ స్పష్టం చేశారు. జుక్కల్‌లో మంచినీళ్ల బాధలు చూశాం. కానీ ఇవాళ మిషన్ భగీరథతో మంచినీళ్లు ఇస్తున్నాం. ఈ పథకం విజయవంతం జరగుతోంది. మంచి మంచి కార్యక్రమాలు చేసుకున్నాం. కాబట్టి మంచిచెడ్డలను ఆలోచించి ఓట్లు వేయాలి తప్ప ఆగమాగం వేయొద్దు. షిండే అద్భుతమైన మంచి మనిషి, ప్రేమగా ఉండే మనిషి. తన వద్దకు ఎప్పుడొచ్చినా.. వ్యక్తిగతమైన పని అడగలేదు. మాది వెనుకబడ్డ ప్రాంతం అని ప్రాజెక్టుల, నీళ్లు అడిగారు. అని కేసీఆర్ గుర్తు చేశారు. మరో గొప్ప వ్యక్తి బీబీ పాటిల్ ఎంపీ ఉన్నారని కేసీఆర్ తెలిపారు. పాటిల్ కంటే ముందు చాలా మంది ఎంపీలు అయ్యారు. ఎవ్వడు ఏ పని చేయలేదు. పాటిల్ ఆధ్వర్యంలో హైవే రోడ్లు వచ్చాయి. ఇంకా వారు కృషి చేస్తున్నారు. ప్రజల రుణం తీర్చుకునేందుకు శ్రద్ధతో పని చేస్తున్నారు. కొన్ని గ్రామాలకు అయితే రోడ్లు లేక డ్రోన్ ద్వారా మందులు అందించిన పరిస్థితులను చూశాం.. ఇప్పుడు చాలా వరకు బాధలు తీరాయి. జుక్కల్‌లో మంచి కార్యక్రమాలు జరిగాయి. మీరంతా త్రివేణి సంగమం లాంటి ప్రాంతంలో ఉన్నారు. మీలో చాలా ఎక్కువ మంది పాండురంగ భక్తులు ఉన్నారని కేసీఆర్ తెలిపారు. చాతగాని దద్దమ్మ ప్రతిపక్ష పార్టీలు, చేతగాని వెదవలు సిద్దిపేట జిల్లా దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడికి పాల్పడ్డారని సీఎం కేసీఆర్ నిప్పులు చెరిగారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డిని లక్షకుపైగా ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నాకు కొంచెం మనసు బాగా లేదు. కారణం ఏంటంటే మనం ప్రజల కోసం పని చేసుకుంటూ వెళ్తున్నాం. సమస్యలపై యుద్ధం చేస్తున్నాం. శత్రువులను సైతం ఇబ్బందిపెట్టలేదు. శ్రీనివాస్‌రెడ్డి ఎలా అయితే అజాతశత్రువుగా బాన్సువాడలో ఉంటరో ఎవరికి ఇబ్బంది కలిగించకుండా రాష్ట్రంలో అలాగే ఉన్నాం. దురదృష్టం ఏంటంటే.. చాతగాని దద్దమ్మ ప్రతిపక్ష పార్టీలు, చాతగాని వెదవలు సిద్దిపేట జిల్లాలో దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై కత్తిపోట్లు పొడిచి దారుణానికి పాల్పడ్డారు. ఇంతకుముందే హైదరాబాద్‌కు తరలించారు. నేను జుక్కల్‌లో ఉన్నప్పుడే వార్త వచ్చింది. వాస్తవానికి అక్కడికి వెళ్లాలనుకున్నాను. అక్కడికి హరీశ్‌రావు, మిగతా మంత్రులు ఉన్నారు. ప్రభాకర్‌రెడ్డి ప్రాణానికి ఇబ్బంది లేదు. మీ కార్యక్రమం ముగించుకొని రండి మీమంతా ఉన్నాం.. ప్రాణానికి ప్రమాదం లేదని చెప్పారు. భగవంతుడి దయతో అపాయం తప్పింది. కానీ, ఇది రాజకీయమా? అరాచకమా ? అంటూ ధ్వజమెత్తారు. ఈ చేతగాని దద్దమ్మలు, వెధవలు పని చేసే చేతగాక, ఎన్నికలు ఫేస్ చేసే దమ్ము లేక హింసకు, దాడులకు దిగజారుతున్నారు అని సీఎం కేసీఆర్ ధ్వజమెత్తారు. కత్తులు పట్టి మా అభ్యర్థుల మీద దాడి చేస్తున్నారు. కత్తి పట్టుకొని పొడవాలంటే ఇంత మందిమి ఉన్నాం.. మాకు చేతులు లేవా..? మొండిదో లండిదో మాకో కత్తి దొరకదా..? ఒక వేళ మాకు తిక్కనే రేగితే.. దుమ్ము దుమ్మే రేగాలి ఈ రాష్ట్రంలో. తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరిస్తున్నాను. ఇవాళ దుబ్బాక అభ్యర్థి మీద జరిగిన దాడి.. ప్రభాకర్ రెడ్డి మీద కాదు.. కేసీఆర్ మీద దాడి జరిగిందని మనవి చేస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. దురదృష్టం ఏంటంటే.. చేతగాని దద్దమ్మ ప్రతిపక్ష పార్టీలు, చేతగాని వెధవలు సిద్దిపేట జిల్లాలో దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై కత్తిపోట్లు పొడిచి దారుణానికి పాల్పడ్డారని కేసీఆర్ మండిపడ్డారు. ఇంతకుముందే హైదరాబాద్‌కు తరలించారు. నేను జుక్కల్‌లో ఉన్నప్పుడే వార్త వచ్చింది. వాస్తవానికి అక్కడికి వెళ్లాలనుకున్నాను. అక్కడ హరీశ్‌రావు, మిగతా మంత్రులు ఉన్నారు. ప్రభాకర్‌రెడ్డి ప్రాణానికి ఇబ్బంది లేదని చెప్పారు. మీ కార్యక్రమం ముగించుకొని రండి మేమంతా ఉన్నాం.. ప్రాణానికి ప్రమాదం లేదని చెప్పారు. భగవంతుడి దయతో అపాయం తప్పింది. కానీ, ఇది రాజకీయమా? అరాచకమా..? అంటూ నిప్పులు చెరిగారు కేసీఆర్. పదేండ్లలో ఎన్నో ఎన్నికలు జరిగాయి.. ఎన్నడు మనం హింసకు దిగలేదు అని కేసీఆర్ గుర్తు చేశారు. ప్రజలు గెలిపిస్తే గెలిచినం.. చేతనైన కాడికి ప్రజలకు సేవ చేసినం తప్ప.. దుర్మార్గమైన పనులు చేయలేదు. ఇవాళ దుబ్బాక అభ్యర్థి మీద జరిగిన దాడి.. ప్రభాకర్ రెడ్డి మీద కాదు.. కేసీఆర్ మీద దాడి జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ దాడులను ఆపకపోతే సెల్ఫ్ కంట్రోల్ చేసుకోకపోతే మాక్కూడా దమ్మున్నది. మేం కూడా అదే పనికి ఎత్తుకుంటే మీరు ఎక్కడ కూడా మిగలరు. దుమ్ము కూడా మిగలదని మనవి చేస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు. మేం పదవుల్లో ఉన్నామని, మాకు బాధ్యతలు ఇచ్చారని, తిరిగి ప్రజలకు సేవ చేసే పనిలో ఉన్నాం అని కేసీఆర్ తెలిపారు. కరెంట్ ఎట్ల రావాలి.. నీళ్లు ఎట్ల రావాలి.. నిజాం సాగర్ ఎట్ల నిండాలని పంటలు ఎట్ల పండాలి.. పండిన పంటలను ఎట్ల కొనుగోలు చేయాలి అనే పనుల్లో మేం ఉంటే.. మీరేమో ఈ దుర్మార్గమైన పని చేసుకుంటూ ముందుకు పోతున్నారు. ఎజెండా చెప్పండి మీకు దమ్ముంటే.. ప్రజల ముందుకు రండి.. మీ వాదన ఏంటో చెప్పండి. మా వాదన మేం చెప్తం.. ఎవర్ని గెలిపిస్తే వారు పని చేయాలి. లేకుంటే ఎవడికున్న పని వాడు చేయాలి. ఎద్దో, ఎవుసమో ఏదున్నదో అది చూసుకోవాలి. కానీ లంగచాతలు ఏంది.. గూండాగిరి ఏంది.. కత్తులు పట్టి పొడిచేది ఏందని కేసీఆర్ నిలదీశారు. గన్‌మెన్ అప్రమత్తంగా ఉండటంతో ప్రభాకర్ రెడ్డి ప్రాణాలు బతికాయని కేసీఆర్ తెలిపారు. పాపం గన్‌మెన్‌కు కూడా దెబ్బ తగిలింది. మొత్తానికి మోసం తప్పింది.. ఆయన ప్రాణాలకు ఆపాయం లేదు. ఈ రకమైన దాడులను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని తెలంగాణ మేధావి లోకం, పెద్దలు, రాష్ట్ర శ్రేయస్సు కోరేవారందరూ కూడా ఈ దుర్మార్గాలను, హింస రాజకీయాలను ఖండించాలని బాన్సువాడ నుంచి అప్పీల్ చేస్తున్నా. పిరికిపందలు, చేతకాని వారే ఈ పని చేస్తరు తప్ప చేతనైన మొగోడు ఎవరు కూడా ఈ పని చేయడు. తస్మాత్ జాగ్రత్తా.. అని హెచ్చరిస్తున్నానని చెప్పి కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# ఉత్కంఠంగా సాగనున్న కోరుట్ల ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

కల్వకుంట్ల సంజయ్ కి టిక్కట్టు ఇప్పించుకొన్నాడు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన జువ్వాడి నర్సింగరావు ఈసారి కూడా కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలో ఉండగా, బిజేపి స్థానిక నాయకులను కాదని, నిజామాబాద్ ఏం పి ధర్మపురి అరవింద్ ను రంగంలో దించింది. ఈయన ఇక్కడి నుండి పోటీ చేయడం వల్ల ప్రక్కనున్న వేములవాడ, జగిత్యాల నియోజక వర్గాల అభ్యర్థులకు కూడా కొంత బలం చేకూరుతుందని పార్టీ భావిస్తుంది. కోరుట్ల, మెటుపల్లి మున్సిపాలిటీలు, గ్రామీణ మండలాలతో సహా, ఇబ్రాహీం పట్నం, మల్లాపూర్, కొత్తగా ఏర్పడిన బండలింగాపూర్ మండలాలు ఈ నియోజకవర్గంలో భాగంగా ఉన్నాయి. కోరుట్ల పట్టణంలో ముస్లిం మైనార్టీ ఓటర్లు ఎక్కువే. గతంలో కోరుట్ల వోటర్లతోనే మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు గెలిచాడు. కోరుట్ల కు చెందిన శీకారి విశ్వనాథం కూడా తెలుగుదేశం అభ్యర్థిగా 1985 లో విజయం సాధించడానికి కూడా ఇక్కడి మైనార్టీలే కారణం. మొన్నటి వరకు భారతీయ రాష్ట్ర సమితి కి మద్దతుగా ఉన్న మైనార్టీ నాయకులు ఇప్పుడు ఊగిసలాటలో ఉన్నట్లుగా తెలుస్తుంది. మొన్నటి వరకు కాంగ్రెస్ టిక్కట్టు ఆశించిన సుజిత్ ఇంకా తన నిర్ణయం ప్రకటించలేదు. కోరుట్ల పట్టణం, మల్లాపూర్ మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి నర్సింగరావు కు బలం ఉండగా, మెటుపల్లి పట్టణం, ఇబ్రాహీంపట్నం మండలాలలో విద్యాసాగార రావకు ఎక్కువ బలం ఉంటుంది. ఇబ్రాహీంపట్నం మండలంతో పాటు మెటుపల్లి లో కొంత మేర కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకుడు కొమిరెడ్డి రాంలు వర్గం బలంగా ఉంది. ఆయన గతంలో ఒకసారి, ఆయన భార్య జ్యోతి ఒకసారి శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు. ఆయన తరువాత ఆయన కొడుకు కోంరెడ్డి కరం ఈ వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ, నిన్నటి వరకు కాంగ్రెస్ టిక్కట్టు ఆశించాడు. సాధారణంగా ఈ వర్గం అధికార కాంగ్రెస్ అభ్యర్థిని మొదటి నుండి వ్యతిరేకిస్తుంది. ఇప్పటికీ కాంగ్రెస్ లో ఒక ప్రత్యేక వర్గంగా కొనసాగుతూ, అధికారిక కాంగ్రెస్ అభ్యర్థికి ఎంతమేర సహకరిస్తుందనేది ప్రశ్నే. బీసీలలోనే బిజెపి కి వ్యతిరేకత ఇక బిజెపి లో స్థానిక అభ్యర్థిని కాదని, వేరే వారికి టిక్కట్టు ఇవ్వడాన్ని పద్మశాలి వర్గం వ్యతిరేకయిస్తుంది. రెండు నెలల క్రితం కోరుట్లలో పద్మశాలి ఐక్యత సమావేశం ఏర్పాటు చేసి, స్థానిక టిక్కట్టుతో పాటు మరో 10 చోట్ల పద్మశాలీలకే టిక్కట్టు ఇవ్వాలని అన్నీ పార్టీలను డిమాండ్ చేశారు. ఇక్కడి నుండి బిజేపి నుండి సాంబారు ప్రభాకర్ టిక్కట్టును ఆశించాడు. ఈయన తో పాటు బిజేపి నాయకుడు సురభి భూంరావు కొడుకు, సురభి నవీన్ గత ఆరేడునె లలుగా ఇక్కడే ఉంటూ, పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. వీరిద్దరిని కాదని అరవింద్ కు టిక్కట్టు ఇవ్వడం చూస్తుంటే, ఖచ్చితంగా భారతీయ రాష్ట్ర సమితి అభ్యర్థి డా. సంజయ్ ని ఓడించాలనే ప్రయత్నంలో భాగంగానే స్థానిక అభ్యర్థులను ప్రక్కన పెట్టినట్లు అనుకొంటున్నారు. ఇది అరవింద్ కు కూడా ప్రతిష్టాత్మకం కానుంది. ఈయన ఇక్కడి నుండి పోటీ చేయడంతో, వేములబాద, జగిత్యాలొాజకవర్గాల యాలో కూడా కొంత మేర ప్రభావం ఉండవచ్చని భావిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి, భారతీయ రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి ఇద్దరు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు. తండ్రి తరువాత వారి వారసత్వంగా ఈ ఇద్దరు శాసన సభలో అడుగుపెట్టాలని ఆతృతతో ఉన్నారు. కాంగ్రెస్ లో కెవిపి రామచంద్రారావు వర్గానికి చెందిన నర్సింగరావు, భారతీయ రాష్ట్ర సమితి కెటిఆర్ స్నేహితునిగా డా. సంజయ్ లు ఇద్దరు తమ కుటుంభ వారసత్వం నిలబెట్టాలని ప్రయత్నిస్తున్నారు. నర్సింగరావు గతం లో కూడా విఫల ప్రయత్నం చేశాడు. ఈ ఇద్దరితో పాటు బిజేపి అభ్యర్థి అరవింద్ కూడా స్థానికంగా ఉండరు. ఒకరు నిజామాబాద్ కేంద్రంగా పనిచేస్తే, మరో ఇద్దరు హైదరాబాద కేంద్రంగా రాజకీయాలు చేస్తుంటారు. ఎన్నికళాల కొరకు అందరూ స్థానికత గురించి చెప్పుకోవడం మాట అటుంచి, ఇక్కడి నుండి గతంలో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచిన సత్యనాయన రావు, బిజేపి అభ్యర్థిగా సిహెచ్.విద్యాసాగర్ రావు తప్ప, మిగతా అన్నీ ఎన్నికల్లో స్థానికులే గెలిచారు. ఇప్పుడు రాష్ట్రం అంతా కాంగ్రెస్ గాలి వీస్తుందని, కాంగ్రెస్ తప్పకుండా గెలుస్తుందని, దానికి తోడు నర్సింగరావుకు గతంలో ఓడిపోయిన సానుభూతి కూడా తొడవుతుందని, ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు. తన తండ్రి రత్నాకర్ రావు కోరుట్లలో వెటర్నరీ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు ఈ ప్రాంత అభివృద్ధి ఎంతో కృషి చేశాడని, ఆయనకు ఉన్న గౌరవాన్ని కూడా ఓట్లుగా మార్చుకోవచ్చనేది కాంగ్రెస్ ఆలోచన. ప్రపంచ నాయకుడుగా ఎదిగిన మోడి నాయకత్వం లో, రాష్ట్ర ప్రగతి కొరకు మాకే ఓటేయాలని బిజేపి ప్రచారం చేస్తుంది. గత ఎన్నికల సమయంలో మాటిచ్చి, ఇటీవలే పసుపు బోర్డ్ ఏర్పాటుచేసినాని, కాంగ్రెస్, భారతీయ రాష్ట్ర సమితి పార్టీల కాలంలో మూసేసిన ముత్యంపేట చక్కర ఫాక్టరీని తిరిగి ప్రారంభిస్తాననే హామీతో ఈ ఎన్నికల్లో రైతుల ఓట్ల ను పొందాలని బిజేపి అభ్యర్థి అరవింద్ పోటీ పడుతున్నారు.

### ప్రభుత్వ సంక్షేమ పథకాలే దిక్కు

ఇక భారతీయ రాష్ట్ర సమితి పార్టీ శాసన సభ్యునిగా తన తండ్రి చేసిన అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయనే ధీమాతో, డా. సంజయ్ ప్రచారం చేస్తున్నాడు. ప్రత్యేకంగా తానంటూ చేసిన అభివృద్ది ఏమి లేకపోవడం కూడా కొంత విమర్శలకు తావిస్తుంది. కానీ పార్టీ వర్గాలలో డా. సంజయ్ కంటే, తండ్రి విద్యాసాగర్ రావే బాగుండెదని, ఆయనకు ఉన్నంత సాన్నిహిత్యం, చొరవ డా. సంజయ్ కు లేవని కార్యకర్తలు గుసాగుసలాడుతున్నారు. ఇదే విషయాన్ని ఇంటలిజెన్స్ వర్గాలు కూడా పార్టీ అధినేతకు చేరవేసినా, కెటిఆర్ పట్టుదల, సంజయ్ ఆకాంక్ష తండ్రులను వెనిక్కి నెట్టి, పార్టీ అభ్యర్థిగా డా. సంజయ్ రంగంలో ఉన్నారు. గత ఎన్నికల్లో కూడా డా. పోటీలో ఉంటారని ప్రచారం జరిగినా, ఎందుకో అప్పుడు సాగర్ రావే పోటీలో ఉన్నారు. డా. సంజయ్, గత ఐదు సంవత్సరాలుగా తండ్రి కంటే కొడుకే నియోజక వర్గంలో పలు కార్యక్రమాలలో పాల్గొని, ప్రజలతో సత్సంబండాలు పెంచుకొనే ప్రయత్నం చేశాడు. కోరుట్ల త్రికోణ పోటీలో ఎవరి బలం వారిదైనా, ఆయా పార్టీలలోని వర్గపోరును తట్టుకొని, అందరి సహకారం పొందగలిగే అభ్యర్థికి విజయం చేకూరవచ్చు. నిజానికి భారతీయ రాష్ట్ర సమితి అభ్యర్థి డా. సంజయ్ కి గెలుపు నల్లేరుమీద నడకలా ఉంటుందని భావించినా, బిజేపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ రాకతో కొంత గట్టిగా కృషిచేయాల్సి ఉందని స్థానిక నాయకులు భావిస్తున్నారు. డబ్బు ఖర్చు పెట్టడంలో ముగ్గురు, ఎవరికి ఎవరు తీసిపోని విధంగా ఉండడం తో, గెలుపు ఓటముల నిర్ణయాలు ఇప్పుడే తేలేదిగాలేవు.

### జాడ లేని గల్ఫ్ కార్మికుల నాయకులు

ఎన్నికల సమయంలో చాలా గ్రామాలలో, వార్డులలో కార్యకర్తలు రోజుకో పార్టీ కండువా కప్పుకొంటూ, రంగులు మారుస్తున్నారు. మండల స్థాయి నాయకులు, సర్పంచ్ లు కూడా ఎప్పుడు ఎవరి వైపు ఉంటారో తెలియని ఆయమోయ పరిస్థితులు ఉన్నాయ్. వీటికి తోడు గల్ఫ్ కు వలస వెళ్ళిన వారి కుటుంబాల వారు ఎలా వ్యవహరిస్తారో తెలియని అయోమయం. గల్ఫ్ కార్మికల దుస్థితిని పట్టించుకోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోటీలో దిగుతామని ప్రకటించిన పలు గల్ఫ్ కార్మిక సంక్షేమ సంఘాల జాడే లేదు. పోటీ కి దిగురతామని, వందల సంఖ్యలో నామినేషన్లు వేస్తామని చేసిన ప్రకటనలన్నిపత్రికలకే పరిమితం అయి, క్షేత్ర స్థాయిలో ఒక్క నాయకుడు కూడా కనబడడం లేదు. ఎన్నికల నాటికి ఈ వర్గ నాయకులు ఎవరి తరపున ప్రచారం చేస్తారో చూడాలి.

# హామీలు సరే..నిధుల సంగతేంది?

తెంగాణలో అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పోటీలు పడి ఎన్నికల హామీలు గుప్పించాయి. ప్రధానంగా రైతులు, మహిళలను లక్ష్యంగా చేసుకొని హామీలు ప్రకటించాయి. ఈ రెండు పార్టీలూ ఆ వర్గాల ఓట్లపైనే ఆశలు పెట్టుకున్నాయి. వీరి కోసం ప్రకటించిన హామీలకు వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయని ఆర్థిక నిపుణులు అంటున్నారు. ఈ రెండు పార్టీలు ప్రధానంగా ప్రస్తావించిన రైతుబంధు పథకాన్నే చూస్తే..ఈ ఏడాది అంటే 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.15,075 కోట్లను బ్జడెట్‌లో కేటాయించింది తెలంగాణ ప్రభుత్వం. ప్రస్తుతం ఎకరానికి ఏడాదికి రూ.పది వేలు చొప్పున రైతులకు రైతుబంధు ఇస్తోంది. ఇదే హామీ విషయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎకరానికి ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఇస్తామని ప్రకటించింది. అంటే ప్రస్తుతం ఇస్తున్నట్లుగా ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు బంధు అమలు చేయాలంటే దాదాపు రూ.22 వేల కోట్లు కావాలి. అదే బీఆర్ఎస్ మాత్రం వచ్చే ఐదేళ్లలో సాయాన్ని రూ.16వేల కోట్లకు పెంచుతామని హామీ ఇచ్చింది. ఇప్పటికిప్పుడు వచ్చే ఏడాది నుంచి మాత్రం రూ.12వేలు చేస్తామని ప్రకటించింది. ఇలా పెంచేందుకు దాదాపు రూ.18వేల కోట్లకు బ్జడెట్ పెంచాల్సి ఉంటుంది. ఈ లెక్కన రైతుబంధు విషయంలో ఆయా పార్టీలు అధికారంలోకి వచ్చే దాన్ని బట్టి ప్రస్తుతం కేటాయిస్తున్న బ్జడెట్ కంటే అధికంగా రూ.3 నుంచి 7వేల కోట్లు అవసరమవుతాయని స్పష్టంగా తెలుస్తోంది. కాబట్టి, కాంగ్రెస్, బీఆర్ఎస్ మేనిఫెస్టోల ఆధారంగా ఏ మేరకు నిధులు అవసరం అవుతాయో ఇప్పటికే కొన్ని అంచనాలున్నాయి.ఇప్పుడున్న రాష్ట్ర బ్జడెట్ 2023-24 సంవత్సరానికి ప్రతిపాదించిన రూ.2.90 లక్షల కోట్లకు అదనంగా మరో రూ.90వేల కోట్లు అవసరం అవుతాయి. అంత బ్జడెట్ ఎక్కడి నుంచి తీసుకువస్తారనేది అసలు ప్రశ్న. దీనికి సంబంధించి సమాధానం చెప్పాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉంది. ఇక, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలలో భాగంగా ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న ఆసరా ఫించన్ని రూ.2,016ను రూ.4,000కు పెంచుతామని ప్రకటించింది. ఆసరా పింఛన్ల అర్హత వయసును ప్రభుత్వం 57 ఏళ్లకు తగ్గించింది. దీని ప్రకారం తెలంగాణ వ్యాప్తంగా 53,09,474 మంది పింఛనుదారులున్నారు. ప్రస్తుతం దీని కోసం ఏటా పెడుతున్న ఖర్చు రూ.11,628 కోట్లు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీలో భాగంగా లెక్కలు వేసుకుంటే రూ.21,237కోట్లు కావాల్సి ఉంటుంది. బీఆర్ఎస్ మాత్రం ఇప్పటికిప్పుడు వచ్చే ఏడాది నుంచి పింఛన్లు రూ.3,016కు పెంచుతామని ప్రకటించింది. తర్వాత నాలుగేళ్లలో రూ.5,00 ఏటా పెంచుతూ రూ.5,016 చేస్తామని ప్రకటించింది. ఈ లెక్కన ఇప్పటికిప్పుడు వచ్చే ఏడాది నుంచి బ్జడెట్‌లో రూ.16,013 కోట్లు కేటాయించాల్సి ఉంటుంది. వికలాంగుల పింఛన్లు మరో రూ.1000 పెంచుతామని కూడా పార్టీలు ప్రకటించాయి. కాబట్టి దానికి అదనపు నిధులు అవసరం. మహాలక్ష్మి పథకం కింద కాంగ్రెస్ పార్టీ ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని ప్రకటించింది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గ్యాస్ సిలిండర్ ధర రూ.500కు తగ్గించడం వంటి హామీలున్నాయి. ఈ హామీలు అమలు చేయాలంటే రూ.5-6వేల కోట్లు అవసరం అవుతాయి. వీటన్నిటి దృష్ట్యా, పార్టీలు ప్రకటిస్తున్న హామీలు అమలు చేయాలంటే ఆర్థికంగా పెద్దఎత్తున భారం పడటం ఖాయం. అధికారంలోకి రావాలనే కాంక్షతో హామీలు ఇస్తున్నారే తప్ప ఆదాయం ఎలా వస్తుందనేది ఆలోచన చేయడం లేదని అనిపిస్తోంది. ఇప్పటికే ఎఫ్ఆర్బీఎం పరిమితులు దాటుకుని అప్పులు చేశారు. కొత్త పథకాలు తీసుకువచ్చినా, కొత్త పథకాలు ప్రవేశపెట్టిన అప్పులు మరింత చేయాల్సి ఉంటుంది. ఓటర్లను ఆకర్షించేందుకు ఒకరు ఒక పథకం ప్రకటిస్తే.. మరొక పార్టీ దానికి మరింత హంగులు అద్ది ప్రకటిస్తోంది. ఉదాహరణకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రకటించింది.ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర రూ.955గా తెలంగాణలో ఉంది. రూ.455 సబ్సిడీని తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే భరిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. తర్వాత బీఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టోలో ఏకంగా గ్యాస్ సిలిండర్ రూ.400కే ఇస్తామని చెప్పింది. ఇలా ఒకరు ఒక పథకం ప్రకటిస్తే.. దాన్ని మరింతగా పెంచి మరొక పార్టీ ప్రకటించడం ఆనవాయితీగా మారింది.నిపుణుల అంచనా ప్రకారం దళితబంధు, బీసీ బంధు వంటి పథకాల కింద లబ్దిదారులందరికీ ఒకేసారి ఇవ్వాలనుకుంటే రూ.2.50లక్షల కోట్లు కావాలి. ఈ ఏడాది ఆర్థిక లోటు రూ.38,235 కోట్లుగా ఉంది. ఈ పరిస్థితుల్లో నీటి పారుదల ప్రాజెక్టులు, ఇతరత్రా ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తూనే కొత్త పథకాలకు నిధులు కేటాయించాలి. కేవలం రూ.4,882 కోట్ల రెవెన్యూ మిగులుతో రూ.లక్ష కోట్ల విలువైన పథకాలను ఏ విధంగా అమలు చేస్తుందనేది ప్రభుత్వం చెప్పాలి. అంతిమంగా అప్పులు చేసి పథకాలు కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అప్పుడు తెలంగాణ రాష్ట్ర బ్జడెట్ దాదాపు రూ.3 లక్షల 80 వేల కోట్లకు పెంచాల్సి ఉంటుంది. రైతుబంధు, ఆసరా పింఛన్లు, దళితబంధు, బీసీ బంధు సహా ప్రస్తుతం ప్రకటించిన హామీలను లెక్కగడితే ఈ అంచనా వచ్చింది. మరి ఈ లోటును ప్రభుత్వం ఎలా అధిగమిస్తుంది? ఒకటి అప్పులు చేయాలి..రెండు ప్రజలపై పన్నుల భారం మోపాలి. ఇప్పటికే ఇబ్బడి ముబ్బడిగా ప్రభుత్వం అప్పులు చేసింది. కాబట్టి ఎవరు అధికారంలోకి వచ్చినా పన్నుల భారం కచ్చితంగా ప్రజలపై ఉంటుందని దీనిని బట్టి అర్థమవుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో సొంత పన్ను ఆదాయం ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.1.31 లక్షల కోట్ల అంచనాగా ఉంది. ఇది కేవలం అంచనా మాత్రమే. పూర్తిగా వసూలు అవుతుందన్న గ్యారెంటీ లేదు. ఈ నిధులు జీతాలకే సరిపోవు. అలాంటప్పుడు పథకాలకు నిధులు కావాలంటే అప్పులు, పన్నులు, రుణాలపై ఆధారపడాలి. ఇది ప్రజలపై భారం మోపడమే. ప్రభుత్వాలు ఒకచేత్తో పెడుతూ.. మరో చేత్తో లాక్కొంటున్నట్లుగా ఉంది. ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ఇప్పుడున్న బ్జడెట్‌ను రెండింతలు చేయాలి...మరి దీనికి తగ్గట్టుగా ఆదాయం రెండింతలు చేయగలరా? ఈ ప్రశ్న రాజకీయ పార్టీలు వేసుకుని హామీలు గుప్పిస్తే బాగుండేది!!

# పల్లె ప్రాంతాల పండుగ అట్ల తద్ది

## ఆడపిల్లలకు ఎంతో ఇష్టమైన పండగ-అక్టోబర్31..అట్ల తద్ది



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

ఆంధ్ర దేశ విశిష్ట సాంప్రదా యాల్లో 'అట్లతద్ది' జరుపు కోవడం ఒకటి. మనం జరుపు కునే అట్లతద్ది పండుగ ఉత్తర భారత దేశ స్త్రీలు చేసుకునే 'కార్వా చౌత్' వేడుకతో సమానం. రోమ్ లో కూడా ఇలాంటి ఆచారం ఉంది. జనవరి 20, 21వ తేదీన వచ్చే 'సెయింట్ ఆగ్నెస్ ఈవ్' మన అట్లతద్ది పండుగ లాగే ఉంటుంది. పార్వతీదేవి (గౌరీ) శివుని భర్తగా పొందాలని కోరు కోగా, నారదముని విషయం తెల్సుకుని వచ్చి ఆమె కోరిక ఫలించడానికి "అట్లతద్ది వ్రతం" చేయమని చెప్తాడు. పార్వతీ దేవి ఈ అట్లతద్ది వ్రతం చేసి మహాదేవుని భర్తగా పొందుతుంది. పార్వతిదేవి తొలుత చేసిన విశిష్టమైన వ్రతమే ఈ అట్లతద్ది. స్రీలు సౌభాగ్యం కోసం చేసుకొనే వ్రతం. తెలుగునాట మహిళలకే ప్రత్యేకమైన పండు గల్లో 'అట్ల తద్ది' ఒకటి. వివాహి తలు సౌభాగ్యాన్నీ, పెళ్ళి కావలసిన అమ్మాయిలు మంచి వరుడినీ ఆశిస్తూ చేసుకొనే వేడుక



ఇది. ఆడవాళ్ళు తమ భర్తలు ఆయురారోగ్యాలతో పదికాలాల పాటు సుఖంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటూ అట్లతద్ది జరుపు కుంటారు. పశ్చిమ దేశాల ప్రభావం తో 'అట్లతద్ది' లాంటి సంప్రదాయ పండుగలు జరుపుకునే ఆచారం సన్నగిల్లు తున్నప్పటికీ ఇంకా ఈ సంప్ర దాయం మరుగున పడలేదు. ఇప్పటికీ చాలామంది పెళ్ళయిన స్త్రీలు 'అట్లతద్ది' జరుపు కుంటున్నారు. అట్ల తదియ లేక అట్లతద్ది పల్లె ప్రాంతాల తెలుగు వారి పండుగ. ఇది ఆశ్వయుజ బహుళ తదియ నాడు చేసు కుంటాం.

పల్లె ప్రాంతాల్లో తెలుగింటి ఆడపడుచులంతా తెల్లవారు ఝామున లేచి శుభ్రంగా తల స్నానం చేసి ఉపవాసంతో ఇంటిలో తూర్పున మంటపాన్నీ ఏర్పరచి గౌరీదేవిని ప్రతిష్టిస్తారు. ముందుగా వినాయకుని పూజించి, ఆయన తల్లి ఐన గౌరీదేవిని స్తుంతించి, పాటలు పాడుతారు. సాయంత్రం వరకూ ఉపవాసం ఉండి, ఆకాశంలో చంద్రోదయ మయ్యాక మరలా గౌరీమాతను పూజించి,' త్రిదశ పరివృతాం సేవితాం సిద్ధికామైః' - అంటూ స్త్రీలంతా అట్లను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి ప్రార్థిస్తారు. పదిమంది ముత్తైదు వులకు బొట్టు, కాటుక ఇచ్చి, పాదాలకు పసుపు రాచి, ఒక్కోరికీ 11 అట్లు, 11 పండ్లు వాయనంగా ఇస్తారు. "ఇస్తినమ్మ వాయనం", అంటూ చీరకొంగుతో పళ్ళెం పట్టుకుని ముత్తైదువుకు ఇస్తూ అంటారు, ముత్తైదువ "పుచ్చుకుంటినమ్మ వాయనం" అంటుంది.

ఇలా మూడు మార్లు అన్నాక " నా వాయనం పుచ్చుకునే దెవరూ" అని అంటే ఆ ముత్తైదువ " నేనే గౌరీదేవిని, కోరిన కోరికలన్నీ తీరుస్తాను" అంటుండగా ఆమెకు నమస్కరించి, అక్షతలు శిరస్సున వేయించుకుని, అట్లతద్ది నోము కథ చెప్పుకుంటారు. పది పువ్వుల ముడితో తోరం కట్టుకుంటారు. చిన్న అమ్మాయిలు, కన్నె పిల్లలంతా సూర్యోదయానికి ముందే స్నానాలు చేసి చద్దన్నం, గోంగూర పచ్చడి, నువ్వుల పొడి, గడ్డ పెరుగుతో కడుపు నిండా తిని తాంబూలం వేసుకుని చేతులూ, కాళ్ల మాదిరిగానే నోరును కూడా ఎర్రగా పండించుకుంటారు. ఆ తరువాత తిన్నది జీర్ణమయ్యే దాకా ఆట లాడుతూ, తోటల్లో చెట్లకు వేసుకున్న ఊయ్యాలలు ఊగుతూ' 'అట్లతద్దోయ్ ఆరట్లోయ్ - ముద్ద పప్పోయ్ మూడట్లోయ్' అంటూ పాటలు పాడుతూ ఆనందంగా గడుపుతారు. కొందరు అవకాశాన్ని బట్టి ముత్తైదువులకు నల్లపూసలు, లక్కకోళ్ళు, రవిక గుడ్డలు, దక్షిణ తాంబూలాలు ఇచ్చి భోజనాలు పెట్టిన తర్వాత తామూ భోజనము చేస్తారు. ఈపండుగలో విశేష మేమంటే 11 రకాల పళ్లు తినడం,11 సార్లు తాంబూలం వేసుకోడం,11 సార్లు ఉయ్యాల ఊగడం, గోరింటాకు పెట్టుకోవడం, ముఖ్య ఘట్టాలు. దీన్ని 'ఉయ్యాల పండగ' అనీ, 'గోరింటాకు పండగ' అనీ కూడా అంటారు. ఈ పండగ చేయడం వలన గౌరీదేవి అనుగ్రహంతో పెళ్ళి కాని అమ్మాయిలకు మంచి సుగుణాలు కలిగిన వ్యక్తి భర్తగా వస్తాడనీ, పెళ్ళైన వారికి పిల్లలు కలుగుతారని, ముత్తైదు తనం జీవితాంతం ఉంటుందనీ, పుణ్యం వస్తుందనీ విశ్వాసం. కన్నె పిల్లలంతా ఆడ పడుచు లకు బంధు వులకు ఇరుగు పొరుగులకు వాయినాలిస్తారు. సాయకాలం గోపూజ చేస్తారు. చెరువులో కానీ కాలువలలో కానీ నదుల్లో కానీ దీపాలను వదుల్తారు. ముందు రోజు రాత్రే అరచేతులకు గోరింటాకు పెట్టుకుని, ఉదయాన్నే బాగా పండిందాని చూసుకుంటారు.

ముందు రోజు నుంచే పండుగ హడావిడి మొదలవు తుంది. ఒక్క గోరింట చెట్టుకూ ఆకులు మిగలకుండా కోసుకుని రోట్లో వేసి రుబ్బుకుంటారు. అన్నిట్లోనూ పోటీలే. ఇలా గోరింటాకు పెట్టుకోడంలో ఆరోగ్య సూత్రం కూడా ఉంది. పూర్వం మహిళలు పని చేసేప్పుడు ఎక్కువగా నీటిలో చేతులు, కాళ్ళు తడిసేవి. ఇలా గోరింటాకు పెట్టుకోడం వలన గోరింటలోని వ్యాధి నిరోధక శక్తివలన శరీరం చల్లబడి వివిధ రకాల క్రిముల వలన వేళ్ళకు, గోళ్ళకు, అరికాళ్ళకు కలిగే సమస్యల నుండి రక్షణ లభిస్తుంది. గోళ్ళు పుచ్చవు. ఇది స్త్రీలు సౌభాగ్యం కోసం చేసుకునే వ్రతంగా చెప్తారు. వివాహం కాని అమ్మాయిలు పూర్వం గ్రామాల్లో తప్పనిసరిగా మంచి భర్తకోసం ఈవ్రతాన్ని చేసేవారు. ఈవ్రతంలో చంద్రారాధన ప్రధానమైన పూజ. చంద్రకళల్లో కొలువై వున్న శక్తి అనుగ్రహం చేత స్రీసౌభాగ్యము పెరుగుతుంది. కుటుంబములో సుఖ శాంతులు స్థిరంగా ఉంటాయి.

ఈ పండగలో అమ్మవారికి అట్లు నైవేద్యముగా పెట్టడములో ఒక అంతర్థాం కూడా ఉంది. నవగ్రహాల లోని కుజునికి అట్లంటే మహా ప్రీతి! అట్లను ఆయనకు నైవేద్యముగా పెడితే కుజదోష పరిహారమై సంసార సుఖములో ఎటువంటి అడ్డంకులు రావన్న విశ్వాసం. రజోదయమునకు కారకుడు కనుక ఋతుచక్రం సరిగా వుంచి ఋతు సమస్యలు రానివ్వకుండా కాపాడుతాడు. అందువలన గర్భ ధారణలో ఎటువంటి సమస్యలు ఎదురవ్వవు. మినప్పిండి, బియ్యప్పిండి కలిపి అట్లను తయారు చేస్తారు. మినుములు రాహువునకు, బియ్యము చంద్రునకు ఇష్టమైన ధాన్యాలు. గర్భ దోషాలు తొలగి పోవాలం టే ఈ అట్లనే వాయనముగా ఇవ్వాలి. గర్భస్రావము రాకుండా, సుఖ ప్రసవం అయ్యేందుకు కూడా ఈ అట్లదానం దోహద పడుతుందని అంటారు. ముత్తైదువులకు అట్లను వాయనముగా ఇవ్వటం, వారి పాదాలు పట్టుకుని పసుపు రాయటం, గౌరవించడం వంటి పనుల వలన దానగుణం పెంచడంతో పాటుగా సమానత్వం , స్వార్థ రాహిత్యం కూడా పెరుగుతాయి. అట్లతద్ది లోని 'అట్ల'కు ఇంతటి వైద్య విజ్ఞానం నిక్షిప్తం చేయబడి వుంది.

# రైల్వే నిద్ర నుంచి ఎప్పుడు మేల్కోంటుంది

## పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

## ఈ రైలు ప్రమాదం చాలా బాధాకరం: కేజ్రీవాల్

## రైలు ప్రమాదంపై ప్రశ్నించిన ప్రతిపక్షాలు

ఆంధ్రప్రదేశ్‌లో ఆదివారం సాయంత్రం జరిగిన రైలు ప్రమాదంలో కనీసం 9 మంది మరణించారు. మూడు డజన్ల మందికి పైగా గాయపడ్డారు. చికిత్స కోసం ఆసుపత్రులలో చేరారు. మరోవైపు ఈ ప్రమాదంపై ప్రతిపక్షాలు ప్రశ్నలు సంధించాయి. రైల్వేశాఖ నిద్ర నుంచి ఎప్పుడు మేల్కొంటుందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రశ్నించారు. దేశంలో తరచూ ఇలాంటి రైలు ప్రమాదాలు జరగడం చాలా ఆందోళనకరమని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లాలో హౌరా-చెన్నై లైన్‌లో రైలు సిగ్నల్‌ను దాటి మరొక రైలును ఢీకొనడంతో అనేక కోచ్‌లు పట్టాలు తప్పాయి. 08532 విశాఖపట్నం-పలాస ప్యాసింజర్ రైలు, 08504 విశాఖపట్నం-రాయగడ ప్యాసింజర్ ఢీకొనడంతో సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగింది. విశాఖపట్నం-పలాస ప్యాసింజర్ రైలు వెనుక నుంచి రెండు కోచ్‌లు, సిగ్నల్‌కు ముందు వెళ్లిన విశాఖపట్నం-రాయగడ ప్యాసింజర్ రైలు పట్టాలు తప్పినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రమాదానికి మానవ తప్పిదమే కారణమని రైల్వే శాఖ వెల్లడించింది. దీనిపై విచారణ జరుగుతోంది.మరోవైపు ఈ రైలు ప్రమాదం తర్వాత, మమతా బెనర్జీ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లో పోస్ట్ చేశారు. రైళ్లు ఢీకొనడం, కోచ్‌లు పట్టాలు తప్పడం, కోచ్‌లలో చిక్కుకున్న నిస్సహాయ ప్రయాణికులు ఇలా పదే పదే జరుగుతూనే ఉంది. బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలపాలని, సత్వర సహాయక చర్యలు చేపట్టాలి. తక్షణ దర్యాప్తు కోరారు. రైల్వేశాఖ నిద్రమత్తు నుండి ఎప్పుడు బయటపడుతుంది అంటూ ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఈ రైలు ప్రమాదం చాలా బాధాకరం. ఈ ప్రమాదంలో తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను' కేజ్రీవాల్ ట్విట్టర్‌లో రాశారు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

**'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ " శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...**

**-ఎడిటర్**

# నవ్వుతూ నవ్వుతూ



ప్రతిమనిషి జీవితంలో ఒక మలుపు ఉంటుంది.అది సాధారణంగా అయితే చదువు విషయం లేకుంటే పెళ్లి విషయం. అట్లాంటిదే ఈ కథ.ఏడుస్తూ కూచున్న బిడ్డ అఖిల తో తండ్రి వెంకటయ్య చెప్పిన సముదాయింపు ఈ కథ. అది 1980 సంవత్సరం.అఖిలని ప్రైవేటు గా పరీక్ష కట్టించారు తల్లిదండ్రి ఆర్థికంగా కాలేజీలో చదివించే స్తోమతు లేక.అయితే పరీక్షకి సంబంధించిన నోట్స్ కానీ పుస్తకాలు కానీ మొత్తం దొరికే ఏర్పాట్లు చేయలేదు.కొనే స్థోమతలేక పాత విద్యార్థులు ఎవరున్నారు వెతుక్కుని వాళ్ళని బతిమిలాడి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉన్న రోజులవి.అసలే వ్యాకరణం అర్థం కాక నోట్స్ కూడ సరిగా లేక ఏడుస్తూ కూచున్న అఖిలని తండ్రి వచ్చి భుజంపై చెయ్యి వేసి ఓదార్చి నీకు ఎంత వివరం దొరికితే అంతే చదువు. ఊరికే కలత పడకు.ఏడుపు వల్ల తలనొప్పి,కళ్ళు నొప్పి మళ్లీ రేపు పరీక్ష ఉంది కనుక కొద్దిసేపు ఏమీ ఆలోచన లేకుండా నిద్రపో తల్లీ! అని ఇంకొక విషయం తల్లీ నాకు ఆర్థికంగా నా పిల్లలని మంచి కాలేజీలలో చదివించే స్తోమత లేదు. కానీ అవకాశం ఉన్నంత వరకు విద్యని పెంచుకుంటూ పోవాలి తప్ప లేని దాని గూర్చి ఎక్కువ విచారపడద్దు. విచారం వల్ల ఆరోగ్యం పాడు,నీ చుట్టూ ఉన్న నీవారినికూడ నువు విచారపెట్టిందానివి ఔతవు.తండ్రి చెప్తున్న మాటలకి కొద్దిగ ఊరట అనిపించింది అఖిలకి.తండ్రి ఇంకా ఇలా చెప్పసాగాడు.ఒక తరానికి ఇంకో తరానికి కొన్ని కొన్ని లాభాలు నష్టాలు ఉంటూనే ఉంటాయి. కొన్ని అనుకోకుండా కలిసివస్తాయి ఏ తరానికి ఐనా.ఎప్పటి మార్పుని అప్పుడు మనకి అర్థం కాకున్న స్వీకరించడానికి తయారుగా ఉండాలి.కొత్తవి నేర్చుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి.ముఖ్యంగా అమ్మాయిలు అత్తవారింటికి వెళ్లాల్సి ఉంటుంది.భర్త అత్తమామలు,మరుదులు ఆడపడుచులు వీళ్ళందరితో ఉండాల్సి ఉంటుంది.భర్త ఆదాయం ఎక్కువ తక్కువ ఐనా అందరినీ ఉన్నదాంట్లో కలుపుకు పోయే గుణం బాగా అలవాటు కావాలి అంటే ముందు నువ్వు నవ్వుతూ మాట్లాడేఅలవాటు చేసు కోవాలి. నవ్వుతూ అందర్నీ పలకరించడం ఒక గొప్ప సంపద.ఆ సంపద పెరిగేదే కానీ తరిగేది కాదు.దానివల్ల మనల్ని ఎవరూ దూరం చేసుకోవాలి అనుకోరు.ఈ మాటలన్నీ నా మీద చాలా బాగా పని చేశాయి. అంతే కాదు నేను మిగిలిన పరీక్షలు ఉన్న పుస్తకాలతోనే చదివి చక్కగానే రాసి రెండవ శ్రేణిలో పాసయ్యాను.నాన్న ఆరోజు చెప్పిన మాటలు నా సంసార జీవితములో అడుగడుగునా ఉపయోగపడ్డాయి. తర్వాత నేను నవ్వుతూనే ఉండడానికే ఎక్కువ సార్లు మొగ్గుచూపాను.దానివల్ల నాకు అనారోగ్య సమస్యలు కూడ ఎక్కువ ఎదురుకాలేదు మన జీవితాల్లో అనుకున్నది దక్కకపోవడం దక్కింది నచ్చకపోవడం దాదాపు ప్రతి మనిషికి జరిగే విషయమే. అదే తలపోస్తూ ఉండకపోవడమే చేయగలిగే తక్షణ కర్తవ్యం.దక్కనిదాని గూర్చి బాధపడి ఇతరుల సంతోషాన్ని హరించడం హర్షించతగింది కాదు.

**డా. భోజన్నగారి అనసూయ**
**నిజామాబాద్.99898 22494.**

# ఎన్నికల మ్యానిఫెస్టో - ఫార్మసిస్ట్‌లు



సాధారణ ఎన్నికలు రాంగనే రాజకీయ పక్షాలు ఆకట్టుకొనే మానిఫెస్టోలు ప్రకటించటం, ప్రజలు తమకు కావలసిన వాటి కోసం పరికించటం సాధారణంగా జరిగే విషయమే. తమకు మేలు చేసే అంశాలు కనిపిస్తే ఆనందం, లేకపోతే వాటిని చేర్పించాలని ఆరాటం సహజం. మ్యానిఫెస్టోలలో పేర్కొనే అంశాలలో వైద్య ఆరోగ్య రంగం కూడా ప్రధానమైనది. ఆరోగ్య రంగంలోని ఫార్మసిస్ట్ లు మాని ఫెస్టోలలో ప్రతిసారీ విస్మరణకు గురి అయితున్నరు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఈసారీ అదే జరిగినప్పటికీ ఆయా పార్టీల దృష్టికి తెచ్చి చేర్పించుకోవాలని ఫార్మసిస్ట్ లు తపన పడుతున్నరు. వైద్య రంగం అనంగనే మెడికల్ ప్రాక్టిషనర్ లు మాత్రమే నిష్ణాతులు అనే అభిప్రాయం ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు కలిగి ఉన్నయి. ఈ అభిప్రాయం వలన నష్టపోతున్న ఒక వర్గం - ఫార్మసిస్ట్ లు. మెడిసిన్ చదివిన వారి ప్రాక్టిస్ - సూపర్ స్పెషలిస్ట్ లైనా - అంతా మెడిసిన్స్ మీదనే ఆధారపడి ఉంటది. అట్టి మెడిసిన్స్ ఉత్పత్తి తదితర సమస్త విషయాల విజ్ఞాన సమాహారం ఫార్మసీ. ఫార్మసీలో డిప్లొమా మొదలు పోస్ట్ డాక్టోరల్ ఫెలో వరకు ఉన్నత చదువులు ఉన్నయి. 2008లో అమెరికా నమూనాలోని ఫార్మ్ డి అనే 6 సంవత్సరాల క్లినికల్ కోర్స్ ప్రారంభమైంది. ఫార్మసీ ఒక మెడికల్ స్పెషాలిటీ. ఫార్మసీ నిపుణులను ఫార్మసిస్ట్ లు అంటరు. ఫార్మసిస్ట్ లు కమ్యూనిటీ, హాస్పిటల్, ఇండస్ట్రీ, రెగ్యులేటరీ, బోధన, పరిశోధన అభివృద్ధి వంటి పలు రంగాలలో సేవలు అందిస్తున్నరు. ప్రజలకు ప్రత్యక్ష సేవలు అందించేది మెడికల్ షాప్ లలో ఉండే కమ్యూనిటీ ఫార్మసిస్ట్ లు మరియు వైద్యశాలలలో ఉండే హాస్పిటల్ ఫార్మసిస్ట్ లు. కమ్యూనిటీ మరియు హాస్పిటల్ ఫార్మసిస్ట్ లు చదివిన ఉన్నత విద్యకు, వారి పట్ల ఉన్న సామాజిక దృష్టి, గుర్తింపు గమనిస్తే విలోమంగా కనిపిస్తున్నయి. తెలంగాణ రాష్ట్రంలో 70 వేల ఫార్మసిస్ట్ లు ఉన్నరు. కోవిడ్ 19 నుంచి బయటపడటానికి ఫార్మసిస్ట్ లు అందించిన సేవలు అమూల్యమైనవి. ప్రపంచ స్థాయిలో తెలంగాణ ఫార్మా రంగానికి ఉన్న ప్రఖ్యాతి అందరికీ తెలిసిందే! ఫార్మసిస్ట్ ల జీవన ప్రమాణాలు, స్థితిగతులు మాత్రం అధోగతిలో ఉన్నయి. ఇది బాధాకరం.

**మానిఫెస్టోలో చేర్చవలసిన అంశాలు:**

ఫార్మసీకి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు, కేంద్రం మరియు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా విడుదల చేసే ఉత్తర్వుల ప్రకారం ఎప్పటికప్పుడు రాష్ట్ర రికార్డ్ ల సవరణ మరియు అమలు,ఫార్మాసిటీలో ప్రభుత్వ రంగ ఔషధ పరిశ్రమ, ఆరోగ్య శాఖలో ఫార్మసీ డైరెక్టరేట్, అన్ని వైద్య కళాశాలలు, జిల్లా వైద్యశాలలలో హాస్పిటల్ అండ్ క్లినికల్ ఫార్మసీ డిపార్ట్మెంట్స్ ఏర్పాటు, మెడికల్ కాలేజ్ ప్రాంగణాలలో బి ఫార్మ్ ప్రాక్టీస్ కళాశాలల ప్రారంభం, వైద్యశాలలలో ఓపి సెన్సస్, మంచాల సంఖ్యను పట్టి ఫార్మసిస్టల పెంపుదల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ముగ్గురు ఫార్మసిస్ట్ లు, పల్లె మరియు బస్తి దవాఖానలలో ఫార్మసిస్ట్ ల నియామకం, సెకండరీ ప్రెస్క్రైబర్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ మరియు ప్రైమరీ హెల్త్ ప్రొవైడర్ లుగా ఫార్మసిస్ట్‌లు.హాస్టల్స్, ఆవాస మరియు సాంకేతిక విద్యా సంస్థలలో ఆరోగ్య పర్యవేక్షకులుగా ఫార్మసిస్ట్‌లు, ఫార్మసిస్ట్ లకు ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగంలో సముచిత వేతనాలు, ప్రమోషన్‌లు, ప్రభుత్వ రంగంలోని తెలంగాణ సోషియల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఫార్మసీ కాలేజ్ ఫర్ ఉమెన్ లో శాశ్వత ప్రాతిపదికన బోధనా సిబ్బంది,ఫార్మసీ ప్రాక్టీస్ రెగ్యులేషన్స్ అమలు, ఫార్మసిస్ట్ ల సొంత ప్రాక్టీస్ కు అనుమతి, ఔషధాలు ఉన్న అన్ని చోట్ల ఫార్మసిస్ట్‌ల నియామకం,కమ్యూనిటీ ఫార్మసీ, ఫార్మసీ పరిశ్రమ ప్రారంభించటానికి ఫార్మసిస్ట్ లకు బ్యాంక్ రుణాలు, ప్రభుత్వ పథకాల ద్వారా సహాయం. కమ్యూనిటీ మరియు చైన్ ఫార్మసీలలో పనిచేసే అందరూ ఫార్మసిస్ట్ లే ఉండే విధంగా చర్య. మెడికల్ షాప్‌లు, పరిశ్రమల సంఖ్యకు అనుగుణంగా డ్రగ్స్ ఇన్స్పెక్టర్‌ల సంఖ్య పెంపుదల, హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ గా ఫార్మసిస్ట్ లకు సాధికారత.

**డాక్టర్ రాపోలు సత్యనారాయణ**
**ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ జీవితకాల సభ్యుడు**
**పాలకుర్తి - 9440163211**

prajamantalau daily pages (31-10)_times of varha main (13-2).qxd 10/31/2023 5:20 AM Page 4



## టిజెఎస్‌కు సతీష్, రజని ఇరువురు రాజీనామా



**జనగామ అక్టోబర్ 30 (ప్రజామంటలు):** తెలంగాణ జన సమితి రాష్ట్ర పార్టీకి, క్రియాశీల సభ్యత్వానికి టీజేఎస్ రాష్ట్ర నాయకులు, జనగామ జిల్లాకు చెందిన ఆకుల సతీష్ కుమార్ పార్టీకి రాజీనామా చేశారు. అలాగే తెలంగాణ జన సమితి మహిళా రాష్ట్ర నాయకురాలిగా ఆకుల రజిని కూడా పార్టీ క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేశారు. వీరి రాజీనామా పత్రాలను పార్టీ అధ్యక్షుడు కోదండరామ్ కు సోమ వారం పంపించారు.

## అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బంది ఏర్పాట్లు



**జనగామ అక్టోబర్ 30 (ప్రజామంటలు):** రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్ అన్నారు. సోమవారం న్యూ ఢిల్లీ నుంచి భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ సన్నద్ధత పై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.నామినేషన్ ప్రక్రియ ముగిసిన తరువాత అవసరమైన బ్యాలెట్ పేపర్ల తయారీ బ్యాలెట్ యూనిట్లు పోస్టల్ బ్యాలెట్స్ సిద్దం చేసుకోవాలని, అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేపట్టాలని , అభ్యర్థులు అధికంగా ఉంటే సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మీడియా సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఎన్నికల రికార్డుల కు సంబంధించి ప్రతి అంశం భద్రపరచాలన్నారు. రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు అవసరమయ్యే వివిధ రకాల అనుమతులను ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ ప్రాతిపదికన నిష్పక్షపాతంగా అందించాలని అన్నారు. నవంబర్ 3 నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉ ంటుందని సన్నద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.ఎన్నికల విధులు సకాలంలో నిష్పక్షపాతంగా నిబంధనలో మేరకు నిర్వహించాలని, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ జరగాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య, ఏసిపి దేవేందర్ రెడ్డి, ఎన్నికల నోడల్ అధికారులు ఇస్మాయిల్, వినోద్ కుమార్, రాంప్రసాద్, దుర్గా రావు, ఎఓ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

10

పలు కుటుంబాలకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పరామర్శలు

జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామానికి చెందిన ఏనుగు ధర్మయ్య,యాల్ల నారాయణ అనారోగ్యం తో బాధపడుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకునీ, గ్రామ యూత్ నాయకులు కుంట రాము బాబాయ్, కుంట సురేష్ అనారోగ్యంతో మరణించగా, ఆరుమురి ధర్మయ్య అనారోగ్యంతో, ఓగులపు మల్లేశం ఆత్మహత్య చేసుకొని మరణించగా, ఓగులపు పెద్దులు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.
000000000000000000000000000000000

# అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టండి

### సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ వీడియో సమావేశం

### సివిజల్ యాప్ పై ప్రజలకు, యువత ముందుకు విస్తృతంగా తీసుకుని వెళ్ళాలి



**జగిత్యాల అక్టోబర్ 30 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ను సజావుగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. సోమవారం న్యూ ఢిల్లీ నుండి ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ, నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన, ఎన్నికల నిబం ధనలు పాటించాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేపట్టాలని , అభ్యర్థులు అధికంగా ఉంటే సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలని, ఈవిఎం యంత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ఈవీఎం యంత్రాలు తరలించే అధికారులకు అవసరమైన భద్రత కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లు, వంటి అన్ని రకాల వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తప్పకుండా అమలు చేయాలని, సి విజల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని అన్నారు. మీడియా సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఎన్నికల రికార్డులకు సంబంధించి ప్రతి అంశం భద్రపరచాలని అన్నారు. రాజకీయ పార్టీలకు , ఎన్నికల తనిఖీలలో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీకి ప్రతి రోజు వచ్చే అప్పీల్ పై చర్చించి నిర్ణయం తీసుకోవాలని, 10 లక్షల కంటే అధికంగా నగదు జప్తు చేసిన సమయంలో ఐటి అధికారులకు సమాచారం అందించాలన్నారు. నవంబర్ 3 నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందని సన్నద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా వివిధ నోడల్ అధికారులతో మాట్లాడుతూ, సి విజిల్ యాప్ పై పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించి యాప్ డౌన్లోడ్ చేసుకునే విధంగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. ఏ ఆధారం లేని డబ్బు, సరుకులు రవాణా చేయకుండా ప్రజలకు తెలియజేయాలని, 50 వేల రూపాయల కన్న ఎక్కువ నగదు తీసుక వెళ్లకూడదనే విషయాన్ని ప్రజలకు తెలియ పరచాలని సూచించారు. ఎన్నికల నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండి విధులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. సర్వీస్ ఓటర్లు, ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం అర్హత కలిగిన వారు నిర్ణీత ఫారం 12 లో వివరాలను సమర్పించే విధంగా ఏర్పాట్లు చేపట్టాలని నోడల్ అధికారిని ఆదేశించారు. 80 సంవత్సరాలకు పైబడిన వారు, 40 శాతం కన్నా అంగవైకల్యం కలిగిన వారు ఇంటినుండి ఓటుహక్కు కల్పించుకునేం దుకు నిర్ణీత ఫారం 12 డిలో పూర్తి వివరాలతో ఆయా అధికారులకు సమర్పించాలని అన్నారు. జిల్లాలో అక్రమంగా మద్యం రవాణా, అమ్మకాలు సాగిస్తున్నట్లు సమాచారం ఉందని, అబ్కారీ అధికారులు పోలీసు సిబ్బంది సహకారంతో దాడులు నిర్వహించి, కేసులు నమోదు చేయాలని అన్నారు. బెల్టు షాపులు పూర్తిగా తొలగించాలని అన్నారు. ఎక్సైజ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానిత ప్రాంతాలలో దాడులు నిర్వహించాలన్నారు. ఓటుహక్కు కలిగిన ప్రతీ ఒక్కరు విధిగా ఓటు వేసే విధంగా ప్రచారం స్వీప్ ఆధ్వర్యంలో నిర్వహించాలని అన్నారు. నోడల్ అధికారులు రోజువారీ నివేదికలను సమర్పించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, ఆర్డీఓ/రిటర్నింగ్ అధికారులు రాజేశ్వర్, నరసింహ మూర్తి, డి.ఎస్.పి.లు, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం..



**జనగామ అక్టోబర్ 30 (ప్రజామంటలు):** అసెంబ్లీ ఎన్నికలు-2023 లో ఎన్నికల విధులకు కేటాయించిన పిఓ, ఏపిఓ, సిబ్బందికి శిక్షణ తరగతులు జనగామ పట్టణం ఏబివి డిగ్రీ కాలేజ్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య హాజరై మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేందుకు పోలింగ్ అధికారులు కీలక పాత్ర పోషించాలని అందుకు కావాల్సిన అన్ని విషయాలపై అవగాహన కల్పించడం కోసం ఇప్పటికే మాస్టర్ ట్రైనర్స్ చే శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ రిటర్నింగ్ అధికారి మురళీ కృష్ణ, ఎన్నికల నోడల్ అధికారులు అనిల్ కుమార్, కె. రాము, వినోద్ కుమార్, చౌడేశ్వరి, కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య, తాహసిల్దార్స్ ఎం. మహిపాల్ రెడ్డి, నాగదివ్య, శ్రీనివాస్ రెడ్డి, శిక్షణ కోసం వచ్చిన పిఓలు, ఏపీవోలు తదితరులు ఉన్నారు.

### అంతర్జాతీయ అద్భుత సాహితీ పురస్కారాన్ని సొంతం చేసుకున్న

## జనగామ కవి డా. మోహనకృష్ణ భార్గవ



**జనగామ అక్టోబర్ 30 (ప్రజామంటలు):** అంతర్జాల మాధ్యమంగా ఆర్యాణీ సకల కళా వేదిక (రి) శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ (రి) సంయుక్తంగా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చరిత్రలో తొలిసారి రికార్డ్ నమోదు కవిత్వ పోటీ నిర్వహించారు. సుమారు రెండు వందలకు పైగా కవులు పాల్గొనగా, నిర్వాహకులు నిర్దేశించిన సామాజిక అంశాలపై కేవలం గంట వ్యవధిలో మోహనకృష్ణ రెండు కవితలు రాసి సమర్పించగా అవి ఉత్తమ కవితలుగా న్యాయనిర్ణేతల చేత ఎంపిక చేయబడ్డాయి. ఇట్టి పోటీలో ఉత్తమ కవిగా నేడు కరీంనగర్ కేంద్రంలోని ఫిల్మ్ భవన్ వేదికగా ప్రముఖ కవి దూడపాక శ్రీధర్ సభాధ్యక్షతన, ప్రముఖ విమర్శకులు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్, వక్త పొర్ల వేణుగోపాల్ రావ్, తెలుగు వెలుగు సాహిత్య వేదిక చైర్మెన్ డాక్టర్ మోటూరి నారాయణ రావు, కొత్త శ్రీనివాస్ గుప్త, మేడగోని రాజమౌళి, రావులపాటి నాగమణి తదితర అతిథుల చేతుల మీదుగా అత్యున్నత అద్భుత సాహితీ రికార్డ్ పురస్కార ప్రశంసా పత్రాన్ని అందించి, గండభేరుండ పంచలోహ కడియాన్ని అలంకరించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. మోహనకృష్ణ తన కవితలను వినిపించి శ్రోతలను అలరించారు, తనకు ఇంతటి అవకాశాన్ని, పురస్కారాన్ని అందించిన నిర్వాహకులకు, న్యాయనిర్ణేతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, కవులు మోహనకృష్ణకు అభినందనలు తెలియజేస్తూ జనగామా కీర్తిని చాటిచెప్తున్నారని కొనియాడారు.

# పోలింగ్ సిబ్బందికి మొదటి శిక్షణ తరగతులు

### జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా




**జగిత్యాల అక్టోబర్ 30 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ సిబ్బందికి నేడు, రేపు (ఈ నెల 30,31 తేదీలలో) మొదటి శిక్షణ తరగతు లను నిర్వహిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర శాసన సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజక వర్గాలలో పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించనున్న పోలింగ్ సిబ్బందికి సోమ, మంగళవారం లలో జగిత్యాల లోని ఎస్.కె. ఎన్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ధర్మపురి లోని ఎస్.టి. బాలుర వసతి గృహం, కోరుట్ల లోని ప్రభుత్వ బాలికల జూనియ కళాశాలలో శిక్షణ తరగతులు ఆయా శిక్షకులతో ఇవ్వడం జరుగు తుందని తెలిపారు. ఇట్టి శిక్షణలు ఆయా సిబ్బందికి ఉదయం, మధ్యాహ్నం సమయాలలో అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణకు నియమించబడిన సిబ్బంది తప్పనిసరిగా శిక్షణ తరగతులకు హాజరు కావాల్సిందిగా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయమునకు విరాళం అందజేసిన దాతలు





**కొడిమ్యాల అక్టోబర్ 30 ( ప్రజా మంటలు) :** కొడిమ్యాల మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం పున: నిర్మాణమునకు కోరుట్ల పట్టణమునకు చెందిన టిటిడి ధర్మ ప్రచార పరిషత్ జగిత్యాల జిల్లా కన్వీనర్ మంచాల జగన్-రోజామణి ల కొడుకు కోడలు విశాల్ - దివ్య ల సంతానం మాన్విత్,మహన్య ల కుటుంబం శాశ్వత చందా దారులుగా 25,116 రూపాయలు ఆలయంనకు విరాళంగా అందజేశారు. మంచాల జగన్ ఈ నెల 28న జరిగిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు జరిగిన రోజు ఆలయమునకు వచ్చి మందిరం నిర్మాణ పనులను చూసి సంతృప్తి చెంది తన వంతు సహాయంగా 25,116 విరాళమును అందజేసినారు. అందజేసిన దాతలకు ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ స్వామి వారి తీర్థ ప్రసాదములు అందజేసి మంగళ శాసనాములు అందజేయడం జరిగింది. ఆలయ పునర్నిర్మాణానికి ఆర్థికంగా సహకరించిన దాతలకు ఆలయ నిర్మాణ కమిటీ తరపున, భక్తుల తరపున, గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.

## పాలకుర్తి కవులకు విశిష్ట సేవా పురస్కారం





**పాలకుర్తి అక్టోబర్ 30 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని ఓ వేడుకల మందిరంలో కొలిపాక బాలయ్య రచించిన నా జీవన ప్రస్థానం, బావ విపంచిక పుస్తకాల ఆవిష్కరణ బాలయ్య సార్ 85వ జన్మదిన వేడుకలు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాలకుర్తి కవులు విశిష్ట సేవా పురస్కారాలు కవులు కళాకారుల ఐక్యవేదిక ఆద్వర్యంలో అందుకున్నారు. శ్రీ సోమనాథ కళాపీఠం అధ్యక్షులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, శ్రీ పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షులు మాన్యపు భుజేందర్ లను ప్రముఖ తెలంగాణ కవి డాక్టర్ నందిని సిద్దారెడ్డి విశిష్ట సేవా పురస్కారాలను అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొరిపాక బాలయ్య, డాక్టర్ లింగంపల్లి రామచంద్ర, డాక్టర్ పోరెడ్డి రంగయ్య, డాక్టర్ పెద్ది వెంకటయ్య, జి. కృష్ణ జనగామ ప్రాంతానికి చెందిన కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బందు పథకంపై ఎంపి అరవింద్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

### ఎమ్మెల్యే కు క్షమాపణ చెప్పాలి : బీఆర్ఎస్ నాయకుల డిమాండ్



**కోరుట్ల అక్టోబర్ 30 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పత్రికా సమావేశం లో మాట్లాడుతూ ఎంపీ అరవింద్ కోరుట్ల నియోజకవర్గంలో దళిత బందు పథకంలో అవినీతి జరిగిందని ఎలాంటి ఆధారాలు లేకుండా మాటలు మాట్లాడడం సరికాదని వారి వ్యాఖ్యలను ఖండిస్తూ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని ఎమ్మెల్యే కు క్షమాపణ చెప్పాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దళిత బంధు పథకంలో బీసీ బందు పథకంలో డబుల్ బెడ్ రూమ్ పథకంలో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రతి ఒక్కరికి పథకాలను అందజేయడం జరిగిందని అలాంటి వ్యక్తిపై ఎంపీ అరవింద్ ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అభివృద్ధిలో పోటీపడాలి అంతేగాని ఎలాంటి ఆధారాలు లేని వ్యాఖ్యలు చేసి ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడితే ఊరుకునేది లేదని ఎంపీ అరవింద్ కోరుట్ల నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏంటని తీసుకొచ్చిన నిధులు ఎన్నని వారు ప్రశ్నించడం జరిగింది, బిఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమ కోసం చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఇకముందు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చీటీ వెంకటరావు ఎంపీపీ తోట నారాయణ కోరుట్ల పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్ మరియు ఇతర కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులకు ఓటు అడిగే హక్కు లేదు

### కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నాగరాజు



**కథలాపూర్ 30 అక్టోబర్ (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితీ నాగరాజు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ నాయకులు సిగ్గు శెరం లేకుండా వ్యవహరిస్తున్నారని పోసానిపేట, దులూరు తాండ్రియాలలో ప్రజలు తరిమి కొడుతున్నారని అయినా సిగ్గు లేకుండా ప్రచారం చేస్తున్నారని బి ఆర్ ఎస్ నాయకుల అక్రమాలు ప్రజలు గమనిస్తున్నారని అందుకే బిఆర్ఎస్ పార్టీ ని తిరస్కరిస్తున్నారని ఏ ఒక్క ప్రశ్న కి బిఆర్ఎస్ నాయకుల దగ్గర సమాధానం లేదని బి ఆర్ ఎస్ నాయకులకి ఓటు అడిగే హక్కు లేదని, కాంగ్రెస్ పార్టీ ఆది శ్రీనన్నను భారీ మెజారిటీ తో ఎమ్మెల్యే గా గెలిపించుకోవాలని అందుకోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడి లా పని చెయ్యాలన్నారు.

## ఎన్నికల నిర్వహణలో పాల్గొనే అధికారులకు శిక్షణ తరగతులు



**జగిత్యాల/ కోరుట్ల అక్టోబర్ 30 (ప్రజామంటలు):** ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని మాస్టర్ శిక్షకులు తిరుపతి అన్నారు. వచ్చే నెల 30 న జరుగనున్న రాష్ట్ర శాసన సభ ఎన్నికల నేపథ్యంలో నేటి నుండి రెండు రోజుల పాటు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులను కొరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల కేంద్రాలలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు నిర్వహించు సమయంలో ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నిర్వహించవలసి ఉంటుందని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించిన పనులపై ఈ శిక్షణ కార్యక్రమంలో వివరించడం జరుగుతుందని అన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీ.వీ.ప్యాట్ ల వినియోగంపై ఎన్నికలు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పూర్తీ అవగాహన కల్పించుటకు శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నియమావళిని అనునరించి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలతో పాటు ఎన్నికల సంబంధించిన మెటిరియల్ ను ఆయా పోలింగ్ సిబ్బందికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో శిక్షకులు జి. సంతోష్ కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేష్, డిప్యూటి సి.ఇ.ఓ. రఘువరన్, ఆయా తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (31-10)_times of varha main (13-2).qxd 10/31/2023 5:20 AM Page 5



# పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా విద్యార్థులకు ఓపెన్ హౌస్ పై అవగాహన

**జగిత్యాల అక్టోబర్ 30 (ప్రజామంటలు):** పోలీస్ ఫ్లాగ్ డే, పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా విధి నిర్వహణలో అసువులు బాసిన అమరవీరుల త్యాగలను స్మరిస్తూ జిల్లా పోలీస్ కార్యాలయంలో పాఠశాలల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని ఉద్యేశించి జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర రావు మాట్లాడుతూ.... పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వివిధ అంశాలపై విధ్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉదేశ్యంతో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమానికి ప్రభుత్వ మరియు సుమారు 200 మంది విద్యార్థులు హాజరయ్యారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వివరించిన విషయాలు.. ఫ్రెండ్లీ పొలిసింగ్ విధానం ద్వారా ప్రజలకు దగ్గర అవుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం డే/నైట్ బీట్స్, పెట్రోలింగ్ వ్యవస్థలు ఏవిధంగా పనిచేస్తాయి పేర్కొన్నారు. పోలీసు శాఖ నేరస్తులను సులువుగా గుర్తించడం కోసం అభివృద్ధి చేసిన ఫేస్ రికగ్నిషన్ సిస్టం, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి నూతన సాంకేతికతల గురించి వివరించారు. నేరాలు జరగకుండా నివారించడంలో మరియు జరిగిన నేరాన్ని త్వరగా చేదించడం లో సి.సి కెమెరాలు ఏవిధంగా ఉపయోగపడతాయి. మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం ఏర్పాటయిన షీ టీమ్ లు, భరోసా సెంటర్ ఏవిధంగా పని చేస్తాయి తెలిపారు. పోలీస్ శాఖ ఉపయోగించే ఆయుధాలు, వాటి పనితీరు, ఏ సందర్భాలలో ఉపయోగపడతాయి అని వివరించడం జరిగింది. బాంబ్ స్క్వాడ్స్



ఏవిదంగా బాంబులను నివృత్తి చేస్తుంది. సైబర్ నేరాల గురించి ఏవిధంగా అప్రమత్తంగా వుండాలి, ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, ఏదైనా సైబర్ క్రైమ్ కు గురి అయినట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేసి మీ యొక్క ఫిర్యాదు నమోదు చేయాలని వివరించడం జరిగింది. పై విషయాలకు సంబంధించి అర్మోరర్లు, బాంబ్ స్క్వాడ్ టీం, ఐటి కోర్ భరోసా సిబ్బంది, షిటీమ్, ఫింగర్ ప్రింట్స్, కమ్యూనికేషన్ సిబ్బంది విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరును వివరించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో అడిషనల్ ఎస్పీ లు ప్రభాకర రావు, భీం రావ్, ఆర్.ఐ. లు జానిమియా, వేణు, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్, ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ రాజు, షీ టీం ఎస్. ఐ వెంకటేశ్వర్లు, ఆర్.ఎస్.ఐ లు కృష్ణ, మనీష్, మారుతి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉత్తమ ఉద్యోగులకు సత్కారం



**కోరుట్ల టౌన్ అక్టోబర్ 30 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల ఆర్టీసీ డిపో లో ప్రగతి చక్ర పురస్కారాలు ఆగస్టు -2 023అవార్డు ప్రదానోత్సవం నిర్వహించారు ఉత్తమ ప్రతిభ కనబరి చిన కండక్టర్లు, డ్రైవర్లు, మెకానికులకు డిప్యూటీ రీజియన్ మేనేజర్ మెకానిక్ సత్యనారాయణ ప్రశంసా పత్రాలు, నగదు బహుమతి అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ విజయ మాధురి, పుల్ సింగ్ నాయక్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అరవింద్ రాకతో పోరు రసవత్తరం



**కోరుట్ల టౌన్ అక్టోబర్ 30 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల అసెంబ్లీనియోజకవర్గం నుంచి ఎంపీ ధర్మపురి అరవింద్ పోటీ చేస్తుండడం తో ఇక్కడ పోరు రసవత్తరంగా మారిం ది. ఆయనకు బిజెపి టికెట్ కేటాయించక ముందు బి ఆర్ఎస్, కాంగ్రెస్ ల మధ్యలో పోరు ఉంటుందని అంత భావించారు. ఆయనకు టికెట్ కేటాయించ దంతో బిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ మధ్య పటిష్ట పోరు జరిగే అవకాశం ఉందని భావిస్తు న్నారు. బిఆర్ఎస్ నుండి కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ నుండి జువ్వాడి నరసింగరావు పోటీలో ఉన్నారు.

## సిరిపూర్‌లో బూత్ స్థాయి సన్నాహక సమావేశం

### తిరుగు ప్రయాణంలో ప్రమాదం.. అపోలో ఆసుపత్రికి తరలింపు




**కోరుట్ల టౌన్ అక్టోబర్ 30 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం సిరిపుర్ గ్రామంలో బూత్ స్థాయి సన్నాహక సమావేశం మీటింగు కి హాజరై తిరుగు ప్రయాణంలో మల్లాపూర్ వద్ద యాక్సిడెంట్ కి గురైన మల్లాపూర్ మాజీ మండల అధ్యక్షులు ఇల్లెందుల తిరుమలాచారి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ దగ్గరుండి మేట్ పల్లి ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించగా అక్కడ హాస్పిటల్ సిబ్బంది స్పందించక పోవడంతో కరీంనగర్ అపోలో ఆస్పత్రికి తరలించి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య చికిత్స అందిన్చాలని వైద్యులను కోరారు.

## బీఆర్ఎస్ పథకాలతో మున్నూరు కాపులకే ఎక్కువ లబ్ది

### ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్





**జగిత్యాల అక్టోబర్ 30 (ప్రజామంటలు):** జగిత్యాల జడ్పీ చేర్‌పర్సన్ దావ వసంత ఆద్వర్యంలో జగిత్యాల పట్టణ మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సమ్మేళనానికి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మున్నూరు కాపుల అండ మరువలేనిది. కాపులను అన్ని రంగాల్లో ముందుంచాను. మరో సారి అశీర్వదించండి. ఆగ్రోస్ భవన స్థలంలో కాంగ్రెస్ వారు మళ్లీ ఫ్లెక్సు కట్టేందుకు ప్రయత్నించింద్రు. నేను అదే స్థలంలో మెడికల్ కళాశాలను పెట్టాను అన్నారు ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్. బీఆర్ఎస్ పథకాలతో మున్నూరు కాపులకే ఎక్కువ లబ్ధి. నీరు, కరంటు లేక నాడు భూములు బీడు సాగు నీరు నిరంతర కరంటుతో నేడు సిరుల పంటలు. బీఆర్ఎస్ కు ఓటేసి ఋణం తీర్చుకుందాం. దావ వసంత జడ్పీ చేర్‌పర్సన్, మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం బీఆర్ఎస్కే ఓటేస్తామని ఏకగ్రీవ తీర్మాణం. రాజకీయ జీవితంలో మున్నూరు కాపులు అందించిన అండదండలు మరువలేనివని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో సమావేశాన్ని నిర్వహించిన మున్నూరు కాపులు అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి డా. సంజయ్‌కుమార్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఏకగ్రీవ తీర్మాణం చేశారు.

## సిపిఐ, కాంగ్రెస్ పొత్తు విషయంలో నాన్చుతున్న కాంగ్రెస్

### రెండు రోజుల్లో కాంగ్రెస్ సీట్లు సర్ధుబాటు విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలి : సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్



**హుస్నాబాద్ 30 అక్టోబర్ (ప్రజామంటలు):** దేశాన్ని బిజెపి రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పాలకులు రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చి ప్రజలను దోచుకుంటున్నారని బిజెపి బిఆర్ఎస్ పాలకుల ఓటమే లక్ష్యంగా సిపిఐ పని చేస్తుందని మంద పవన్ తెలిపారు సోమవారం అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిపిఐ నాయకులతో కలిసి మంద పవన్ మాట్లాడుతూ సిపిఐకి బలమైన సిట్లడుగుతే ఎటు తెల్చని కాంగ్రెస్ అధిష్టానం చాలా నిర్లక్ష్యం చేస్తూ ఒకపక్క పొత్తులు అంటూనే కాంగ్రెస్ కు సంబంధించిన అభ్యర్థులను ఏకపక్షంగా ప్రకటించుకుంటు సిపిఐ, సిపిఎంల పట్ల కాంగ్రెస్ దాటవేత దోరణి సరైంది కాదని రెండు రోజుల్లో సీట్లు సద్దు బాటులో విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని మంద పవన్ కాంగ్రెస్ కు సూచన చేసారు. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రచారం చేసుకుంటున్నా పోన్నం ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ సిపిఐ పొత్తులు ఎటు తేలకముందే సిపిఐ మండల, గ్రామ శాఖ మాజీ ప్రజా ప్రతినిధులు సిపిఐ నాయకులను కాంగ్రెస్ తో కలిసి రావాలని ఫోన్ ద్వారా సంప్రదింపులు చేయడం సరికాదని, ఇలాంటి దిగజారుడు విధానాన్ని పోన్నం ప్రభాకర్ గౌడ్ మానుకోవాలని మంద పవన్ అన్నారు. విలేఖరుల సమావేశంలో మంద పవన్ తో పాటు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగీర్ సత్యనారాయణ, యెడల వనేష్, నియోజకవర్గం నాయకులు అందే స్వామి, కొయ్యడ సృజన్ కుమార్, చిగురుమామిడి కొహెడ మండలాల కార్యదర్శులు నాగేల్లి లక్ష్మారెడ్డి, ముంజ గోపి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజివరెడ్డి, కొయ్యడ కొమురయ్య, బొజ్జపురి రాజు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, పొదిల కుమారస్వామి, దండుగుల ఎల్లయ్య, మాడిశెట్టి శ్రీదర్ నేలవేణి స్వప్న, పొన్నాల స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ టిపి మహిళా నేత కాంగ్రేస్‌లో చేరిక

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో చేరిన 'మమత'



**జగిత్యాల అక్టోబర్ 30 (ప్రజామంటలు):** వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నాయకురాలు, ధర్మపురి నియోజకవర్గం పెగడపల్లి మండలం రాములపల్లెకు చెందిన బర్ల మమత కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత కొంతకాలంగా వై ఎస్ ఆర్ తెలంగాణా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలతో కలిసి పార్టీలో చురుకుగా పని చేసిన మమత కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల ఎన్నికల హామీలకు ఆకర్షితులై సోమవారం జగిత్యాల ఇందిరా భవన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైఎస్ఆర్ తెలంగాణా పార్టీ ధర్మపురి నియోజకవర్గ మహిళా కో ఆర్డినేటర్ బర్ల మమత రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ,బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి, పీసీసీ సభ్యులు సంఘనబట్ల దినేష్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు.

## కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు గడప గడపకు ప్రచారం..



**మహాదేవపూర్ అక్టోబర్ 30 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను గురించి ప్రజలకు వివరిస్తూ గడప గడపకు ప్రచారం చేస్తున్నారు ఈ సందర్భంగా అక్బర్ ఖాన్ మాట్లాడు తూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో గ్యారంటీ కార్డులో చెప్పిన ప్రకారం హామీలు అన్ని అమలు చేస్తుందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శి చేకుర్తి శంకరయ్య, యూత్ నాయకులు మోతే సాంబయ్య, గొర్రె శివ శంకర్, చిన్న లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 58,500 నగదు స్వాధీనం

### చేసుకున్న జిల్లా అధికారులు



**కోరుట్ల టౌన్ అక్టోబర్ 30 (ప్రజామంటలు):**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం బండలింగాపూర్ గండి హనుమాన్ చెక్ పోస్ట్ వద్ద అంతర్ జిల్లా పోలీస్ తనిఖీ చేస్తుండగా ఆదివారం ఆర్మూర్ నుండి కోరుట్ల కి వెళ్తున్న ఒక షిఫ్ట్ కారులో 58,500 రూపాయల నగదును సరైన లేనందున సీజ్ చేసి సంబంధిత జిల్లా అధికారులకు ఎస్సై ఉమా సాగర్ ఇబ్రహీంపట్నం పోలీస్ సిబ్బందికి అప్పగించారు.

## బొమ్మెనలో బిఆర్ఎస్ గడపగడపకు ప్రచారం



**కథలాపూర్ అక్టోబర్ 30 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని బొమ్మెన గ్రామంలో గడప గడపకు ప్రచారంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బిఆర్ ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహ రావుకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మూడవ సారి కేసీఆర్ ను ముఖ్యమంత్రి చెయ్యాలని ఓటర్ మహాశయులను ఓటు అడుగుతున్న గ్రామ సర్పంచ్ పిడుగు లావణ్యతిరుపతి రెడ్డి, మండల ఓసీ సెల్ అధ్యక్షులు రొక్కం హరీష్ రెడ్డి, గ్రామ శాఖ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొమ్ముల రాజేందర్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి సభ్యులు కొమ్ముల కిషన్ రెడ్డి, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు రాజ్ కుమార్ , గ్రామ శాఖ అధ్యక్షులు కదారి వెంకటస్వామి, ఉపాధ్యక్షులు బాలే గంగాధర్, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు తాటికొండ గోవర్ధన్, గ్రామ శాఖ మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎండీ సాధిక్ పాషా, గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు, గ్రామ మహిళా విభాగం అధ్యక్షులు, కిరణ్, మనోహర్, వేణు, గంగాధర్, నరసయ్య, గంగారెడ్డి, రాజు, నరసయ్య, జగన్, రమేష్, వారిష్ వివిధ హెూదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలను ఓడించాలి

### ధర్మ సమాజ్ పార్టీ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం హరీష్ గౌడ్



**మేడిపల్లి అక్టోబర్ 30 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గం మేడిపల్లి మండలం కల్వకోట గ్రామంలో ధర్మసమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం హరీష్ గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులతో మాట్లాడుతూ.... ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో అణగారిన వర్గాల అభ్యర్థిగా అగ్రవర్ణ అభ్యర్థులపై పోటీ చేస్తున్న విషయం తెలిపి మోసపూరిత హామీల ప్రచారంతో వస్తున్న బిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ పార్టీలను ఓడించాలనన్నారు.ప్రజలంతా తమ అమూల్యమైన ఓటును ఏ విధమైన ప్రలోభాలకి గురికాకుండా మనందరి జీవితాలను మార్చడం కోసం వచ్చిన ధర్మ సమాజ్ పార్టీ - టార్చ్ లైట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.తమ ఆశీర్వాదం ఎల్లవేళలా ఉంటుందని మంచి ఆశయంతో బయలుదేరిన ధర్మ సమాజ్ పార్టీకి, యువ నాయకత్వానికి అండగా ఉంటామని గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు బాబు మహారాజ్, కోటేష్, వెంకటేష్, సతీష్ లు పాల్గొన్నారు.


### మారుమూల గ్రామస్తులే మరమ్మత్తు చేసుకుంటున్న ఇరు గ్రామాల కల్వర్టు

## 'కల్వర్టు శాశ్వత పరిష్కారం, కలేనా?'



**కథలాపూర్ అక్టోబర్ 30 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని మారుమూల ప్రాంతమైన మండలానికి చిట్ట చివరిగా ఉన్న తుర్తి గ్రామం ఈ కల్వర్టు ఇరు గ్రామాలకు తుర్తి మరియు అంబారిపేట వెళ్లే ప్రధాన రహదారి చిన్న వర్షానికి కూడా ఊరు చేరుకోనటువంటి పరిస్థితి ఏర్పడేది వర్షాకాలం వరదలు తగ్గకపోవడం వల్ల ఈ కల్వర్టులో గుంతలుగా మారాయి చాలామంది ఈ రాత్రి వేళలో ప్రయాణం చేసినప్పుడల్లా కిందపడి ప్రమాదనికి గురి అయ్యారు ఇది పెద్ద సమస్య ఊరికి దీన్ని వేములవాడ శాసనసభ్యులు చెన్నావనేని రమేష్ బాబు తొందరగా పట్టించుకోని సమస్యకు పరిష్కారం చూపిస్తారని గ్రామ ప్రజలు నమ్మారు,అనుకున్నారు కానీ. ఈ సమస్యకు పరిష్కారం చూపలేదు. ఈ ఎలక్షన్ లో నైనా తుర్తి గ్రామం పైన కరుణ కలిగేనా? మా బ్రిడ్జి నిర్మాణం జరిగేనా?నాయకులకు ఈ సమస్యపై ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోని నాధుడే లేడు. మా బ్రిడ్జి నిర్మాణం కలగానే మిగిలేనా? తుర్తి గ్రామ రైతులు ఏకమై వానకాలం పంట ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు పంపడానికి రోడ్డు పరిస్థితి సరిగ్గా లేక రైతులే రోడ్డు నిర్మించుకున్నారు. రైతులను చూసి అయినా ప్రభుత్వ యంత్రాంగం కనుకరించేనా ? ఈ రైతన్న రాజు అయ్యేది ఎన్నడు? తుర్తి గ్రామ ప్రజలకు తీరని లోటు గా ఉందని వాపోతున్నారు.

## ఎన్నికల వ్యూహాలపై దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్



**రాయికల్ అక్టోబర్ 30 (ప్రజామంటలు):** రాయికల్ పట్టణం లోని లక్ష్మి గార్డెన్స్ లో రాయికల్ పట్టణ, మండల స్థాయి భూత్, వార్డు, గ్రామ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు ఎన్నికల్లో అనుసరించవలసిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, జెడ్పీటీసీ అశ్విని జాదవ్, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు ఇంతియాజ్, కోల శ్రీనివాస్, ఏఎంసి చైర్మెన్ రాణి సాయికుమార్, పాక్స్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీ లు, ఉప సర్పంచ్ లు, వివిధ హెూదాల్లో ప్రజా ప్రతినిదులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## "జాతీయ సేవా రత్న" అవార్డు అందుకున్న జెడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్




**చిగురుమామిడి అక్టోబర్ 30 (ప్రజామంటలు):** జాతీయ స్థాయిలో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో సేవా రత్న జాతీయ అవార్డ్ ను చిగురుమామిడి జెడ్పీటీసీ సభ్యులు, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ కు ప్రదానం చేశారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైద్రాబాద్ లో నిర్వహించిన జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమములో బహుజన సాహిత్య అకాడెమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా ఈ అవార్డ్ అందుకున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన పలువురు వ్యక్తులను ఎంపిక చేసి ఆవార్డులని అందిస్తారు. దేశంలోని 27 రాష్ట్రాలలో వివిధ రంగాలలో సేవలు చేసిన దాదాపు 180 మందిని ఎంపిక చేసి వారికి పురస్కారాలను అందజేస్తారు. గత 10 సంవత్సరాల నుండి అక్షర ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ సంస్థ ద్వారా విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, క్రీడ దుస్తుల పంపిణీ, ఉచిత అల్పాహార ఏర్పాటుతో పాటు మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేయడమైనది. విద్యార్థుల మానసిక ఉల్లాసానికి సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాస రచన పోటీలు, మహిళా దినోత్సవాలు తదితర కార్యక్రమాలు చేపట్టారు. పలు రకాల సామాజిక చైతన్య కార్యక్రమాల నిర్వహణను గుర్తించి జాతీయ సేవా రత్న అవార్డును అందజేయనైనది. ఈ పురస్కారం అందుకున్న సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.


## బీసీని 'సీఎం' చేస్తానన్న బీజేపీ నిర్ణయం చారిత్రాత్మకం..



**సనత్ నగర్ అక్టోబర్ 30 (ప్రజామంటలు):** తమ పార్టీ విజయం సాధిస్తే బీసీ ని రాష్ట్ర ముఖ్యమంత్రిని చేస్తామని బీజేపీ అగ్రనాయకత్వం ప్రకటించడం హర్షనీయమని భారతీయ బీసీ సమైఖ్య హైదరాబాద్ జిల్లా అద్యక్షులు పొట్లకాయల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గత దశాబ్దాల కాలంగా రాజకీయంగా అణిచివేయబడిన బీసీలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో బీజేపీ ఈ నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మక మని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీ వర్గాన్ని ఇప్పటికైన ఓ రాజకీయ పార్టీ గుర్తించడం అభినందనీయమన్నారు. బీసీలను సీఎం చేస్తానన్న బీజేపీ కి ఓట్లు వేయాల్సిన అవశ్యకతను ప్రతి బీసీ గుర్తించాలని కోరారు.

# ఐలేని శ్రీనివాస్ రెడ్డి ఇంటికి వెళ్లి పోలీసుల విచారణ

### కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు



**పెగడపల్లి అక్టోబర్ 30 (ప్రజామంటలు):** బత్కేపల్లి గ్రామం పెగడపల్లి మండలం ఐలేని శ్రీనివాస్ రెడ్డి ఇంటికి వెళ్ళి పోలీసులు విచారణ జరిపించారు. టాస్క్ ఫోర్స్ పోలీస్ కానిస్టేబుల్ ఐలేని సుజిత తన భర్త శ్రీనివాస్ రెడ్డికి ఏం జరిగిందో విచారణ జరిపించారు. తన భర్త సుజిత పోలీసులతో తన బాధను చెప్పుకుంది. ఉపాధి నిమిత్తం కొరకు ఇరాక్ దేశం కి వెళ్లిన భర్త ఐదేళ్లుగా పని చేసుకుంటున్న తన ఆరోగ్యం బాగోలేదని తెలిసి ఇండియాకు రావాలని టికెట్ ఓకే చేయించుకుని తిరిగి రాగా ఈనెల 3 న టికెట్ ఓకే చేసుకొన్నారు. తేదీ ఐదు నాడు రావలసిన నా భర్త తేదీ 3 నాడు రాత్రి అదృశ్యం అయ్యాడు. ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ అవ్వడం వల్ల రూమ్ లో ఉన్న మిత్రుడు పవన్ కు ఫోన్ చేసి అడగగా రాత్రి నుండి కనబడటంలేదనీ సమచారం తెలుపగా సుజిత ఏడుస్తూ ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి గారి నివాసం వద్దకు వచ్చి తన బాధను చెప్పుకుంది. విషయం తెలుసుకున్న జీవన్ రెడ్డి గారు వారికి న్యాయం చేయిస్తానని ధైర్యం చెప్పి అనంతరం టిపిసిసి ఎన్నారై కన్వీనర్ షేక్ చాంద్ పాషా గారి ద్వారా భారత ప్రభుత్వానికి సమాచారం తెలుసుకోమన్నారు. జగిత్యాల కి వెళ్లి చాంద్ పాషా గారిని కలిసి విషయాన్ని చెప్పాను. మా ముందే ఇరాక్ కి ఫోన్ చేసి విషయాన్ని ఆరాదీసి వాస్తవాలు సాక్షాలు ఆధారాలు సంపాదించి న్యాయ సలహాతో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు, ఇరాక్ ఎంబసీకి ఈమెయిల్ ద్వారా నా భర్త అదృశ్యమైనట్లు మెయిల్ పంపించారు. స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఇలా ఎమ్మెల్సీ అధికారి యంత్రాంగం నా భర్త అమెరికన్ స్పెషల్ జైల్లో ఉన్నారని సమాచారం అందించారు. ఏమైనా నా భర్త ఉన్నారనీ చాంద్ పాషా గారు తెలుపగా మేము అందరము సంతోషం వ్యక్తం చేశాము. నా భర్త శ్రీనివాస్ రెడ్డి ఆరోగ్యం బాగోలేదని మతి తినేసిపోయిందని నా భర్త చేసిన తప్పును క్షమాభిక్షపెట్టి విడిపించాలని చాంద్ పాషా గారి సహకారంతో ఎంబసీ అధికారి యంత్రంగానికి ఎన్నారై సెల్ చిట్టిబాబు గారికి లిఖితపూర్వకంగా లేఖ రాసి భారత ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టించారని క్షమాభిక్ష చేసి ఇండియాకు రప్పించాలని కోరాం. అనంతరం చాంద్ పాషా తో ఎస్పీ ఏఎస్ఐ జగిత్యాల పోలీస్ అధికారులు టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ ఈరోజు ఫోన్ ద్వారా పూర్తి సమాచారాన్ని సేకరించారు. విషయం చెప్పిన చాంద్ పాషా శ్రీనివాస్ రెడ్డి 2018లో ఇరాక్ దేశానికి వెళ్ళాడు. అక్కడ పని చేసుకుంటూ కాలం గడపగా అప్పుల బాధకు ఐదేళ్ల వరకు అక్కడ పని చేసుకుంటూ తన ఆరోగ్యాన్నీ లెక్క చేయకుండా కుటుంబ సభ్యులకు డబ్బులు పంపిస్తూ అప్పు తీర్చేవాడు. తన ఆరోగ్యాన్ని పూర్తిగా చెడిపోవడంతో మతిస్మితం కోల్పోయాడని భార్య చెప్పగా పోలీసులతో చాంద్ పాషా విచారణకు సహకరించి వాస్తవాలు సాక్షాలు ఆధారాలు సంపాదించిన భారత ప్రభుత్వానికి ఈమెయిల్ ద్వారా సమాచారం అందించిన డాక్యుమెంట్లు పత్రికల్లో వచ్చిన ఘటనలు జగిత్యాల టాస్క్ ఫోర్స్ పోలీస్ లకు వాట్సాప్ ద్వారా సమాచారాన్ని పంపించి శ్రీనివాసరెడ్డిని వెంటనే రిపోర్ట్ పంపించి విడుదల చేయించాలని పోలీస్ శాఖ యంత్రాంగానికి చాంద్ పాషా విజ్ఞప్తి చేసారు. ఏదేమైనా భారత ప్రభుత్వం ఎంబిసి అధికారులు వేగవంతంగా విచారణ జరిపించినందులకు కుటుంబ సభ్యులు, చాంద్ పాషా భారత ప్రభుత్వానికి, ఇండియన్ ఎంబిసి అధికార యంత్రానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ముస్లీంల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



**సనత్ నగర్ అక్టోబర్ 30 (ప్రజామంటలు):** ముస్లీంల సంక్షేమానికి బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్ధి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద నియోజకవర్గ పరిధిలోని ముస్లీం లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు తమ సంపూర్ణ మద్దతు అని సమావేశంలో పాల్గొన్న వారు ముక్త కంఠంతో ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే నియోజకవర్గ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని చెప్పారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, త్రాగునీటి సమస్య పరిష్కరించామని చెప్పారు. అభివృద్ధిలో సనత్ నగర్ ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని తెలిపారు. ముస్లీం లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు కూడా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే పరిష్కారం అయ్యాయని తెలిపారు. బేగంపేట లో ముస్లీం ఖబరస్తాన్ ను నిర్మించాలని ఎన్నో సంవత్సరాల నుండి డిమాండ్ చేస్తూ వస్తున్నా గత నాయకులు కేవలం ఓటు బ్యాంకు గానే ఉపయోగించుకున్నారు తప్ప వారి కోరికను నెరవేర్చలేదని విమర్శించారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ ఇంచార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, ముస్లీం మైనార్టీ నాయకులు ఖలీల్, నోమాన్, అఖిల్, ఫహీం, రజాక్, అబ్బాస్, ఆరీఫ్, కరీం లాలా, ఫాజిల్, యాసిన్, జావీద్, జమీర్, గౌస్, మాజిద్ పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో మనమే గెలుస్తున్నామన్న ధర్మపురి అరవింద్




**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 30 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ గ్రామంలో మండల బూత్ కమిటీ సమావేశానికి బిజెపి పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అరవింద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోనే కోరుట్ల నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలుస్తున్నామని అన్నారు, నియోజకవర్గంలో అభివృద్ధి జరగక ప్రజలు విసిగిపోయారని బిజెపి పార్టీని ఆదరిస్తున్నారని బారీ మెజార్టీతో గెలవడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని గడపగడపకు ప్రచారం చేయాలని అన్నారు, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చిన ఎలాంటి అభివృద్ధి పనులు నియోజకవర్గంలో జరగలేదని, యామాపూర్ ఇబ్రహీంపట్నం లింకు రోడ్ ను ధర్మపురి అరవింద్ పరిశీలించారు, మూడు సంవత్సరాల క్రితం మూడు కోట్లు మంజూరు అయినవి,కానీ రోడ్డు నిర్మాణం కాలేదని అన్నారు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకు కమిషన్ లు ఇస్తేనే పనులు జరిగాయని కమిషన్ ఇవ్వక పోతే కాంట్రాక్టర్లకు పనులు నిలిపివేసరని అన్నారు. మండలంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు 200 మంది బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జేఎన్ సునీత వెంకట్, తీగల శ్రీధర్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్, జకరయ్య, పతంగి వెంకటేష్ యాదవ్, పుస్తెమ్ మహేందర్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటికి బిఆర్ఎస్ మేనిఫెస్టో ప్రచార యాత్ర

**మహాదేవపూర్ అక్టోబర్ 30 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతి బాపు ఆధ్వర్యంలో ఇంటింటికి కే బిఆర్ఎస్ మేనిఫెస్టో కార్యక్రమాన్ని గ్రామ బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు పార్టీ శ్రేణులు ఉత్సాహంగా మేనిఫెస్టో ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటికి ఐదు లక్షల జీవత బీమా తో కెసిఆర్ ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా నిస్తున్నాడని అన్నపూర్ణ పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం ఆసరా పింఛన్లు దశల వారీగా 5 వేలు దివ్యాంగులకు 6 వేలు రైతుబంధు సహాయం 16 వేలకు సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా అర్హులైన మహిళలకు 3 వేలు గౌరవ భృతి 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఆరోగ్యశ్రీ 15 లక్షలకు పెంపు చేయనున్నామని పార్టీ శ్రేణులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ మండల యూత్ అధ్యక్షులు అలీమ్ ఖాన్, టౌన్ ప్రెసిడెంట్ కూర తోట రాకేష్, మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, బిఆర్ఎస్ నాయకులు శీలం లక్ష్మీనారాయణ, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నిర్వహణలో పనిచేస్తున్న ఉద్యోగులు

### 12 డి ఫారం ద్వారా పోస్టల్ బ్యాలెట్ పొందాలి : కలెక్టర్ యాస్మిన్ భాష



**జగిత్యాల అక్టోబర్ 30 (ప్రజామంటలు):** అవసరమైన ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించు కొనుటకు భారత ఎన్నికల కమీషన్ అనుమతించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ కార్పొరేషన్లు, వివిధ మాధ్యమాలలో పనిచేస్తున్న 13 అత్యవసర సర్వీస్ శాఖల్లోని ఉద్యోగులు వారి ఓటుహక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించు కొనుటకు 12 డి ఫారంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. భారత ఏర్ పోర్ట్ అథారిటీ, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, భారత రైల్వే, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, దూరదర్శన్, ఆలిండియా రేడియో, విద్యుత్ శాఖ, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, రాష్ట్ర రవాణా సంస్థ, ఫుడ్ అండ్ సివిల్ సప్లయ్, బిఎస్ఎన్ఎల్ పోలింగ్ రోజున కవరేజీ చేసే మీడియా ప్రతినిధులు ( భారత ఎన్నికల కమీషన్ ఆథరైజేశన్ పొందిన వారు), అగ్నిమాపక సర్వీసులు వంటి శాఖలలో పనిచేస్తూ ఎన్నికల విధుల్లో ఉన్నవారు పోస్టల్ బ్యాలెట్ పద్ధతిన ఓటు హక్కు వినియోగించు కొనుటకు నిర్ణీత ప్రోఫార్మ లో నవంబర్ 8లోగా సంబంధిత రిటర్నింగ్ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఆయా శాఖలలో పనిచేస్తున్న సిబ్బంది దరఖాస్తులను నోడల్ అధికారులుగా నియమించబడిన అధికారులకు 12డి ఫారం లను ఆయా అధికారులు పరిశీలించి సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మీడియా ప్రతినిధులకు సంబంధించిన 12 డి ఫారాలను జిల్లా పౌర సంబంధాల అధికారి జగిత్యాల కు అందజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతీ ఉద్యోగి వినియోగించు కోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## సారంగాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం..





**సారంగాపూర్ అక్టోబర్ 30 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్ లో మండల, వార్డు, గ్రామ స్థాయి భూత్, ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు ఎన్నికల్లో అనుసరించవలసిన విధానాలపై దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్. అనంతరం రేచ పల్లి గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా కండువా వేసి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోల జమున జెడ్ పి టి సి మనోహర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ లు,సర్పంచులు,ఎంపిటీసీ లు, ఉప సర్పంచ్ లు, వివిధ హోదాల్లోని ప్రజా ప్రతినిదులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయి

### ముమ్మరంగా ఇంటింటా ప్రచారం

### ఇంటింటా తిరుగుతూ..కాంగ్రెస్ గ్యారంటీ పథకాలు పంపిణీ

### కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ నాయకురాలు వజ్రమ్మ, యువకులు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి





**జగిత్యాల అక్టోబర్ 30 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని 24 వ వార్డు, 39 వ వార్డులో కాంగ్రెస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేశారు. ఇంటింటా తిరిగి కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు వివరిస్తూ, కాంగ్రెస్ కు ఓటు వేయాలని అభ్యర్థించారు. 39 వార్డులో బీ అర్ ఎస్ నాయకులు వజ్రమ్మ, సాయి, గోపాల్ తదితరులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రచారానికి ప్రజలు నీరాజనం పడుతున్నారు. రాబోయే ఎన్నికల్లో తమ ఓటు కాంగ్రెస్ కే అంటూ పలువురు భరోసా ఇస్తుండడంతో కాంగ్రెస్ శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో ప్రచారం చేశారు. ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో రాజు, రవి, తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, రాజేందర్, రజనీకాంత్, విజయ్, తిరుపతి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



**జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా భోగ శ్రావణి గెలుపు కోసమై సోమవారం జగిత్యాల బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో 11, 12 వార్డులలో ఇంటింటా ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. బిజెపి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను అభ్యర్థించారు. జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల భావి వద్ద గల మడలేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచారానికి శ్రీకారం చుట్టారు.**

prajamantalau daily pages (31-10)_times of varha main (13-2).qxd 10/31/2023 5:20 AM Page 7



## బౌలర్ల అద్భుత ప్రదర్శనతో గట్టెక్కాం



ప్రపంచకప్ 2023లో భారత్ జైత్రయాత్ర కొనసాగుతోంది. ఇప్పటివరకు ఆడిన 6 మ్యాచ్‌లలో టీమిండియా విజయం సాధించింది. లక్నో వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత పోరాటంతో గెలిచి.. పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకోవడమే కాకుండా దాదాపుగా సెమీస్ బెర్తును ఖరారు చేసుకుంది. తొలుత బ్యాటింగ్‌లో కీలక సమయాల్లో వికెట్లను చేర్చుకుని తక్కువ స్కోరుకే పరిమితమైనా.. అద్భుత బౌలింగ్‌తో ప్రత్యర్థిని 129 పరుగులకే ఆలౌట్ చేసింది. ఈ విజయంపై భారత కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. బ్యాటింగ్‌లో తాము 30 పరుగులు తక్కువ చేసినా.. బౌలర్ల అద్భుత ప్రదర్శనతో గట్టెక్కామని చెప్పాడు. మ్యాచ్ అనంతరం రోహిత్ శర్మ మాట్లాడుతూ 'జట్టులోని ప్రతి ఆటగాడికి ఈ మ్యాచ్ పరీక్ష పెట్టింది. క్లిష్ట పరిస్థితుల్లో అనుభవ ప్లేయర్లు అద్భుత ప్రదర్శనతో జట్టును గెలిపించారు. మెగా టోర్నీలో ఇప్పటివరకు మేం ఆడిన తీరు వేరు, ఈ మ్యాచ్‌లో చేసిన పోరాటం వేరు. గత ఐదు మ్యాచ్‌లలో మేం లక్ష్య ఛేదనకు దిగాం. ఈసారి మాత్రం ముందుగా బ్యాటింగ్ చేశాం. బౌలింగ్‌కు అనుకూలంగా ఉన్న పిచ్‌పై ఇంగ్లీష్ బౌలర్ల అద్భుత బౌలింగ్‌ను ఎదుర్కొని స్కోరు బోర్డుపై మంచి లక్ష్యం ఉంచాం. అయితే బ్యాటింగ్‌లో ఆశించిన మేర రాణించలేదు. నాతో పాటు మరికొందరు అనవసరంగా వికెట్లను సమర్పించారు. 30 పరుగులు తక్కువ చేసాం' అని అన్నాడు. 'భారత బౌలింగ్ సూపర్. బౌలర్లు అద్భుతం చేశారు. ఆరంభంలో 2-3 వికెట్లు తీస్తే ప్రత్యర్థిపై ఒత్తిడి పెరుగుతుంది. ఇదే మా బౌలర్లు చేశారు. కీలక సమయాల్లో వికెట్లు తీసిఇంగ్లండ్‌ను కుదురుకోనీయలేదు. పిచ్ పరిస్థితులను కూడా కలిసొచ్చాయి. స్వింగ్‌తో పాటు పిచ్ నుంచి కూడా సహకారం లభించడంతో ఇంగ్లీష్ ఆటగాళ్లకు బ్యాటింగ్ కష్టంగా మారిపోయింది. మా బౌలర్ల అనుభవం మాకు కలిసొచ్చింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించినప్పటికీ.. కొన్ని కీలక అంశాలపై దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. ఈ విజయం బౌలర్లదే. వారి ప్రదర్శన గురించి ఎంత చెప్పినా తక్కువే' అని రోహిత్ శర్మ చెప్పాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి ఇంగ్లండ్ ఔట్?

ప్రస్తుతం భారతదేశంలో వన్డే ప్రపంచ కప్ జరుగుతోంది. ఇదే సమయంలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 పై కీలక అప్‌డేట్ ఇచ్చింది. ఐసీసీ అందించిన సమాచారం ప్రకారం.. వరల్డ్‌కప్‌లో లీగ్ దశ ముగిసిన తర్వాత పాయింట్ల పట్టికలో టాప్ 8లో నిలిచిన జట్లు పాకిస్థాన్ వేదికగా జరిగే ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడనున్నాయి. పాకిస్థాన్ ఇప్పటికే ఆతిథ్య జట్టుగా అర్హత సాధించగా, ప్రపంచకప్‌లో టాప్-7లో నిలిచిన జట్లు ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధిస్తాయి. అంటే ప్రస్తుతం ప్రపంచకప్ స్టాండింగ్స్‌లో 10వ స్థానంలో ఉన్న ఇంగ్లండ్ ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే 8 జట్లను ఈ ప్రపంచకప్ నాటికి నిర్ణయిస్తామని ఐసీసీ తెలిపింది. 8 జట్ల టోర్నమెంట్ జూన్ 2025లో పాకిస్థాన్‌లో నిర్వహించనున్నట్లు వార్తా వెబ్‌సైట్ క్రిక్‌ఇన్ఫో నివేదించింది. భారత్, ఇంగ్లండ్‌ల మధ్య మ్యాచ్ ముగిసిన తర్వాత, ప్రస్తుత ప్రపంచకప్ స్టాండింగ్స్‌లో భారత్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, శ్రీలంక, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, నెదర్లాండ్స్ టాప్-8 స్థానాల్లో ఉన్నాయి. లీగ్ దశ ముగిసే వరకు ఈ జట్లు టాప్-8లో కొనసాగితే.. నెదర్లాండ్స్, ఆఫ్ఘనిస్థాన్ తొలిసారి ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధిస్తాయి. అంటే పాయింట్ల పట్టికలో 10వ స్థానంలో ఉన్న ఇంగ్లీష్ జట్టు ఓటమి పరంపరను కొనసాగిస్తే ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి నిష్క్రమించినట్లే. పాయింట్ల పట్టికలో 10వ స్థానంలో ఉన్న ఇంగ్లండ్ తన తదుపరి మ్యాచ్‌లను ఆస్ట్రేలియా, నెదర్లాండ్స్, పాకిస్థాన్‌లతో ఆడనుంది. ఇంగ్లండ్ ప్రస్తుతం 6 మ్యాచ్‌లు ఆడి 5 ఓటములు, 1 విజయంతో కేవలం 2 పాయింట్లను మాత్రమే కలిగి ఉంది. కాబట్టి ఇంగ్లండ్ టాప్-8లో చేరాలంటే మిగిలిన 3 మ్యాచ్‌ల్లో కనీసం 2 గెలవాల్సి ఉంటుంది. అయితే ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌ల్లో ఓటమి పాలైనందున, మిగిలిన 3 మ్యాచ్‌లలో 2 గెలవడం ఇంగ్లీష్ జట్టుకు చాలా కష్టం. బంగ్లాదేశ్ జట్టు పట్టికలో 9వ స్థానంలో ఉంది. లీగ్ దశ ముగిసిన తర్వాత కూడా ఇంగ్లండ్, బంగ్లాదేశ్‌లు 9వ, 10వ ర్యాంకుల్లో ఉంటే, రెండు జట్లూ 2025 ఛాంపియన్స్ ట్రోఫీని ఆడలేవు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో పాకిస్థాన్ ఆరో స్థానంలో ఉంది. పాయింట్ల పట్టికలో ఎక్కడైనా టాప్-8లో నిలిచినట్లయితే, వారితో పాటు మిగిలిన టాప్-7 జట్లు కూడా అర్హత సాధిస్తాయి. ఒకవేళ పాకిస్థాన్ 9 లేదా 10వ స్థానంలో నిలిచినట్లయితే, పాయింట్ల పట్టికలో టాప్-7లో ఉన్న జట్లతో ఛాంపియన్స్ ట్రోఫీని ఆడతాయి. పట్టికలో పాకిస్థాన్ 10వ స్థానంలో, ఇంగ్లండ్ 8వ స్థానంలో, బంగ్లాదేశ్ 9వ స్థానంలో, నెదర్లాండ్స్ 7వ స్థానంలో నిలిస్తే, ఈ పరిస్థితిలో ఇంగ్లండ్ టాప్ 8లో ఉన్నప్పటికీ ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమవుతుంది. కానీ, నెదర్లాండ్స్ అర్హత సాధిస్తుంది. ప్రస్తుతం నెదర్లాండ్స్ పాయింట్ల పట్టికలో 8వ స్థానంలో ఉంది. మరో మ్యాచ్ గెలిస్తే ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధిస్తుంది. టెస్టు ఆడే దేశాలు వెస్టిండీస్, జింబాబ్వే, ఐర్లాండ్ ప్రస్తుతం జరుగుతున్న వన్డే ప్రపంచకప్‌కు అర్హత సాధించలేదు. అంటే ఇప్పుడు వెలువడిన ఛాంపియన్స్ ట్రోఫీ క్వాలిఫికేషన్ నిబంధనల ప్రకారం ఈ మూడు జట్లు ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడే అవకాశాన్ని కోల్పోయినట్లే అని చెప్పవచ్చు.




## వరల్డ్‌కప్ చరిత్రలో భారత్ అరుదైన రికార్డు!

ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ చరిత్రలో భారత్ అరుదైన రికార్డు సాధించింది. వన్డే ప్రపంచకప్‌లలో అత్యధిక విజయాలు సాధించిన రెండో జట్టుగా టీమిండియా నిలిచింది. వన్డే ప్రపంచకప్ 2023లో భాగంగా ఆదివారం లక్నోలోని ఏకానా స్టేడియంలో డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్‌ను ఓడించిన భారత్ ఈ రికార్డు ఖాతాలో వేసుకుంది. ఈ క్రమంలో న్యూజిలాండ్ (58)ను భారత్ అధిగమించింది. నిన్నటివరకు 58 విజయాలతో భారత్, న్యూజిలాండ్ సంయుక్తంగా రెండో స్థానంలో ఉన్నాయి. వన్డే ప్రపంచకప్‌లలో అత్యధిక విజయాలు సాధించిన జట్టుగా ఆస్ట్రేలియా అగ్ర స్థానంలో కొనసాగుతోంది. వన్డే ప్రపంచకప్‌లలో ఆసీస్ 73 విజయాలు సాధించింది. భారత్ రెండో స్థానంలో ఉండగా.. న్యూజిల్యాండ్ మూడో స్థాయికి పడిపోయింది. ఇక మెగా టోర్నీ హిస్టరీలో పాకిస్తాన్ 47 విజయాలు నమోదు చేయగా.. దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ సంయుక్తంగా 43 మ్యాచుల్లో గెలిచాయి. వన్డే ప్రపంచకప్ 2023లో వరుసగా ఆరు విజయాలు నమోదు చేసిన భారత్.. న్యూజిల్యాండ్‌ను వెనక్కి నెట్టింది. వన్డే వరల్డ్‌కప్ చరిత్రలో 65.56 విజయాలు పర్సంటేజీ ఉన్న భారత్ అత్యధిక విజయాల శాతం ఉన్న జట్లలో కూడా రెండో స్థానంలో కొనసాగుతోంది. ఈ జాబితాలో 75 శాతం విజయాలతో ఆస్ట్రేలియా తొలి స్థానంలో ఉంది. దక్షిణాఫ్రికా 61.43 శాతంతో మూడో స్థానంలో ఉంది. వన్డే ప్రపంచకప్‌లలో 2003 నుంచి ఆస్ట్రేలియా ఆధిపత్యం కొనసాగుతున్న విషయం తెలిసిందే. 2003, 2007, 2015 వన్డే ప్రపంచకప్‌లను ఆసీస్ కైవసం చేసుకుంది. దాంతో ఆ జట్టు ఖాతాలో అత్యధిక విజయాలు చేరాయి. ఆస్ట్రేలియాను అందుకోవాలంటే.. భారత్ చాలా మ్యాచ్‌లు గెలవాల్సి ఉంది.



# కుల్దీప్ యాదవ్ మ్యాజిక్..

టీమిండియా మణికట్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ఇటీవలి కాలంలో ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. ఐపీఎల్ 2023 సహా ఆపై భారత్ ఆడిన సిరీస్‌లలో సత్తాచాటాడు. ఆసియా కప్ 2023 సూపర్-4లో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏకంగా 5 వికెట్స్ పడగొట్టి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అద్భుత ప్రదర్శనతో ఐసీసీ వన్డే ప్రపంచకప్ 2023లో చోటుదక్కిన్చుకున్న కుల్దీప్.. అదే ఫామ్ కొనసాగిస్తున్నాడు. బంతితో మ్యాజిక్ చేస్తూ వికెట్స్ పడగొడుతున్నాడు. తాజాగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో స్టన్నింగ్ డెలివరీతో అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఆదివారం లక్నోలో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌ను భారత్ 100 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించిన విషయం తెలిసిందే. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 229 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో భారత బౌలర్ల ధాటికి ఇంగ్లీష్ జట్టు 34.5 ఓవర్లలో 129 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్‌లో కుల్దీప్ యాదవ్ స్నేక్ బాల్‌కు ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఊహించని రీతిలో టర్న్ అయిన బంతిని చూసి బట్లర్ బిత్తరపోయాడు. ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. 16వ ఓవర్ తొలి బంతిని కుల్దీప్ యాదవ్ వేయగా.. బంతిని అంచనా వేయడంలో జోస్ బట్లర్ విఫలం అయ్యాడు. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్‌లో పిచ్ అయిన బంతి.. అనూహ్యంగా టర్న్ అయి మిడిల్ స్టంప్‌ను ఎగరగొట్టింది. బంతి టర్న్ కాదనుకున్న బట్లర్.. బ్యాక్ ఫుట్ తీసుకుని షాట్ ఆడబోయి మూల్యం చెల్లించుకున్నాడు. బంతి 7.2 డిగ్రీలు టర్న్ అవడంతో బట్లర్ ఫ్యూజులు అవుట్ అయ్యాయి. క్రీజులో కుదురుకున్న బట్లర్ అవుట్ అవ్వడంతో భారత ప్లేయర్స్ సంబరాలు చేసుకున్నారు. ప్రస్తుతం ఈ వికెట్‌కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఫాన్స్ కుల్దీప్ మ్యాజిక్ బంతికి ఫిదా అవుతున్నారు. 'బాల్ ఆఫ్ ది వన్డే ప్రపంచకప్ 2023, బీ'బాల్ ఆఫ్ ది ఇండియా' అని కామెంట్ చేస్తున్నారు.


# జీవితం అంటే ఏంటో తెల్సింది..

### ఆ శరీరాకృతులంటే నచ్చవు :కృతిసనన్



"జీవితంలో అద్భుమైన క్షణాలు ఒక్కసారే వస్తాయి. ఆ ఫీలింగ్ గొప్పది. ఇటీవల జాతీయ అవార్డును రాష్ట్రపతితో అందుకున్నప్పుడు కలిగిన ఆనందాన్ని వర్ణించలేను. మరాఠీ రీమేక్ అయిన 'మిమి'లాంటి మహిళా ప్రాధాన్య పాత్ర 'మిమి రాథోర్' పాత్ర దొరకటం అదృష్టం. ఇందులో సరోగసి అమ్మగా నటించా. ఆ పాత్రకోసం ఎంతో కష్టపడ్డా" అన్నారు కృతిసనన్. టాలీవుడ్‌లో నటిగా పరిచయమై బాలీవుడ్‌లో ఇటీవల జాతీయ అవార్డు అందుకున్న ఈ భామ ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు. సరోగసి అమ్మగా నటించడం కోసం ఎంతో కష్టపడ్డా. ఆ సమయంలో బాగా తినేదాన్ని. ఆకలిగా లేకున్నా బలవంతంగా తినేదాన్ని. యోగా, కసరత్తులు వదిలేశా. 15 కిలోలు బరువు పెరిగా. ఆ కష్టం ఊరికే పోలేదు. తగిన గుర్తింపు దక్కింది. మిర్చిమ్యూజిక్ అవార్డ్స్, ఐఫా, ఫిల్మ్‌ఫేర్ అవార్డులతో పాటు జాతీయ అవార్డు దక్కడం అరుదైన గౌరవం. ఆనందం. ఇలాంటి అమోఘమైన, ఆనందకర, మధురమైన క్షణాలు నటిగా ఇంత త్వరగా వస్తాయని అయితే ఊహించలేదు. నేను సాధారణ అమ్మాయిని. చదువంటే ఇష్టం ఉండేది. ఇంజనీరింగ్ చదివా. డ్యాన్స్ అంటే పిచ్చి. సినిమాల్లోకి రావాలని ఉండేది. అయితే పేరెంట్స్ మాత్రం చదువు గొప్ప నమ్మకాన్ని ఇస్తుంది. కచ్చితంగా బిటెక్ చేశాక 'నీ ఇష్టం' అన్నారు. దీంతో బిటెక్ చదువుతున్నప్పుడే మోడలింగ్ చేశా. ఇంట్రోవర్ట్‌ను. తక్కువగా మాట్లాడే గుణం ఉండటం వల్ల కలిసి మాట్లాడే దాన్ని కాదు. ఉద్యోగావకాశాలు వచ్చాయి. నచ్చలేదు. కాన్ఫిడెంట్ మాత్రం సినిమాల్లో పేరు వస్తుందని ఉండేది. ఏదోటి నేర్చుకోవాలనే తత్వం నాది. దాదాపు ఏడేళ్లకు కెరీర్‌లో కాన్ఫిడెంట్ వచ్చింది. ఇంత స్థాయిలోకి రావటానికి కారణం కుటుంబమే. అమ్మానాన్నల ప్రోత్సాహమే. వారివల్లనే ఇంత ఎత్తుకు ఎదిగా. తెలుగులో 'నేనొక్కడినే' చిత్రంలో మహేష్‌బాబుతో కలిసి నటించే అవకాశం వచ్చింది. అదే సమయంలో టైగర్‌ష్రాఫ్‌కు జోడీగా బాలీవుడ్‌లోకి అడుగెట్టాను. ఏదైనా నేర్చుకోవాలనే ఉత్సాహం నాది. ఇండస్ట్రీలోనే నాకు జీవితం ఏంటో తెలిసింది. మిత్రులతో మెలగటం, సినిమాల కోసం స్క్రిప్టులు వినటం, బాలీవుడ్‌లో జనాలతో అడ్జస్ట్ అవ్వటం, పనిమీద ఏకాగ్రత, ఏదీ పట్టించుకోకుండా నా కెరీర్ గురించి ఆలోచించటం.. ఇలా ఇండస్ట్రీలో ఎన్నో నేర్చుకున్నా. ఇక రూమర్స్‌ను ఎదుర్కోవటం ఇక్కడ మామూలే కాబట్టి పెద్దగా పట్టించుకోను. కొన్ని వెబ్‌సైట్స్ లింక్స్ మా పేరెంట్స్ షేర్ చేస్తుంటారు. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్‌తో 'రాబ్తా' చిత్రంలో నటించా. మంచి వ్యక్తి. తనను మర్చిపోలేను. షారుఖ్, అక్షయ్‌కుమార్‌లాంటి స్టార్ హీరోలతో కలసి నటించాను. రొమాంటిక్, కామెడీ జోనర్స్‌లో నటించా. పానిపట్ లాంటి చారిత్రక చిత్రాల్లోనూ మెప్పించా. అయితే 'మిమి'తో కెరీర్ మారిపోయిందనే చెప్పాలి. ఒకరకంగా కెరీర్‌ను మలుపు తిప్పిన చిత్రమది. కృతి ఇలాంటి పాత్రలు కూడా చేస్తుందని నిరూపించిన చిత్రమది. జాతీయ అవార్డూ వరించింది. 'ఆదిపురుష్'తో జాతీయస్థాయిలో పేరు వచ్చింది. నాలుగైదు చిత్రాలు చేతిలో ఉన్నాయి. ఇలా నాకోసమే మంచి కథలను రచయితలు రాసుకుని రావటం చూస్తుంటే అదృష్టవంతురాలిని అనిపిస్తోంది. మంచి నిద్ర, పేరు, స్నేహితులతో తిరగటం.. ఇంతకంటే ఏం కావాలి అనిపిస్తుంది."

## సీతారాం హీరోయిన్ తెలుగింటి కోడలు కాబోతుందా?



సీతారామం' చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది మరాఠీ సోయగం మృణాల్ ఠాకూర్. ప్రస్తుతం ఈ భామ తెలుగుతో పాటు హిందీలో కూడా భారీ అవకాశాలను దక్కించుకుంటున్నది. ప్రస్తుతం ఈ అమ్మడు తెలుగులో నాని, విజయ్ దేవరకొండ చిత్రాల్లో కథానాయికగా నటిస్తున్నది. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీపై అల్లు అరవింద్ చేసిన వ్యాఖ్యలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ అరవింద్ తాజాగా సైమా వేడుకలో మృనాళ్ థాకూర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గతంలో లావణ్య త్రిపాఠిను హైదరాబాద్‌కు వచ్చేయమ్మా అని దీవిస్తే తాను తెలుగింటి కోడలు అయిందని, ఇప్పుడు మృనాళ్‌ను కూడా అలాగే దీవిస్తున్నానని అరవింద్ తెలిపారు. దాంతో మృనాళ్ ఎవరైనా తెలుగు హీరోతో ప్రేమలో ఉన్నారా అని పలువరు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం మృనాళ్ థాకూర్ క్రేజ్ సౌత్ ఇండస్ట్రీలో బీభత్సంగా ఉంది. మరీ ముఖ్యంగా ఇటీవలే రిలీజైన హాయ్ నాన్న టీజర్‌లో మృనాళ్‌ను చూసి మురిసిపోతున్న యూత్ ఎందరో. అంతేకాకుండా విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్‌లోనూ రెప్పపాటు మెరిసింది. ఇక ఈ రెండు సినిమాలు హిట్టయితే మట్టుకు మృనాళ్ క్రేజ్ పెరిగినట్లే. దీనితో పాటుగా తమిళంలో శివ కార్తికేయన్- ఏ.ఆర్ మురుగుదాస్ కాంబోలో తెరకెక్కుతున్న సినిమాలోనూ మృనాళ్‌నే హీరోయిన్‌గా ఫైనల్ చేసినట్లు తెలుస్తుంది.

## రెండో పెళ్లి గురించి ఫైర్ అయిన ప్రగతి

క్యారెక్టర్ ఆర్టిస్టుగా వందలాది సినిమాల్లో నటించిన ప్రగతి గురించి గత రెండు, మూడు రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు తెగ వైరల్ అవుతున్నాయి. ప్రగతి త్వరలోనే రెండో పెళ్లి చేసుకోబోతుందని, వరుడు కూడా దొరికేసాడని పలు మీడియా వెబ్ సైట్‌లు రాసుకొచ్చాయి. కాగా తాజాగా ఈ వార్తలపై ప్రగతి స్పందించింది. పెళ్లిపై వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అసలు ఇలా ఫేక్ వార్తలను ఎందుకు పుట్టిస్తున్నారని ఫైర్ అయింది. అంతేకాకుండా తనపై వస్తున్న దుష్ప్రచారలపై ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియోను అభిమానులతో పంచుకుంది. ఇతరుల వ్యక్తిగత జీవితాలపై వార్తలు రాసే సమయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రగతి కోరింది. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇష్టం వచ్చినట్లుగా వార్తలు ఎలా రాస్తారని మండిపడింది. గౌరవమైన పొజిషన్‌లో ఉన్నప్పుడు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని కోరింది. అంతేకాకుండా వార్తలు ప్రచురించిన సంస్థపై ఫైర్ అయింది. కాగా ఆ వీడియోను కొద్ది సేపటికే డిలీట్ చేసింది. ప్రగతి 1993లోనే చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. శభాష్ రాము అనే సినిమాలో ఓ చిన్న పాత్రలో మెరిసింది. ఆ తర్వాత దాదాపు తొమిదేళ్లు గ్యాప్ తీసుకుని బాబీ సినిమాతో తెలుగులో రీ ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాలో మహేష్‌బాబు తల్లిగా టెర్రిఫిక్ పర్‌ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత ఇప్పటివరకు ప్రగతి వెనక్కి తిరిగి చూసుకునే రోజు రాలేదు. బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్‌లతో తెగ బిజీ అయిపోయింది. ఒక్క తెలుగులోనే కాకుండా తమిళ, మలయాళ, కన్నడ సినిమాల్లోనూ ప్రగతి నటించింది.



## చెప్పుతో కొట్టినట్లు ఇచ్చేసింది..?

అనసూయ టీవీ యాంకర్‌గా ఎంత ఫేమస్ అయిందో.. ప్రస్తుతం సినిమాల్లో ఆమె ఎంచుకున్న పాత్రలతోనూ అంతే పాపులర్ అయింది. ప్రస్తుతం. టీవీతోపాటు సినిమాలతోనూ బాగా బిజీగా గడుపుతోంది. క్యారెక్టర్ల ఎంపికలో ఆచితూచి అడుగేస్తుంది. ఇక ఆమె ఫైర్ బ్రాండ్ అన్న విషయం తెలిసిందే! సోషల్ మీడియాలో ఆమె పోస్ట్‌ల వల్ల ఎప్పుడూ ఏదో ఒక రచ్చ జరుగుతూనే ఉంటుంది. ఇక ట్రోలింగ్, మీమ్స్ అంటారా లెక్కలేనని. అయితే వీటిపై పెద్ద దృష్టి పెట్టదు అనసూయ. సమయం వచ్చినప్పుడు మాత్రం దీటుగా సమాధానం చెబుతుంది. తాజాగా మరోసారి నెటిజన్లకు టార్గెట్ అయింది అనసూయ. ఓ టీవీ ఛానల్‌లో జరిగే అవార్డ్ ఫంక్షన్ లో భాగంగా ఓ పెర్ఫార్మెన్స్ కోసం అనసూయ మహానటి సావిత్రి గెటప్ వేశారు. అంతే కాదు.. జమున, శ్రీదేవి, సౌందర్య లాగా కూడా కనిపించింది. గతంలో వారు నటించిన పాటలకు అనసూయ డాన్స్ చేసినట్టుగా ఆ ఫొటోలు చూస్తే తెలుస్తోంది. ఆ ఫొటోలనే సోషల్ మీడియాలో షేర్ చేసి "సావిత్రి, జమున, శ్రీదేవి, సౌందర్య పాత్రలకు పెర్‌ఫార్మ్ చేసే అవకాశం నాకు దక్కడం అదృష్టం. ఇదొక చిన్న ట్రిబ్యూట్‌లా ఉంటుంది" అని ట్వీట్‌లో పేర్కొంది. ఆ ఫొటోలు చూసి చాలామంది పాజిటివ్‌గా స్పందించారు. అచ్చం సావిత్రి గారిలా ఉన్నారు" అంటూ కామెంట్స్ చేశారు. ఓ నెటిజన అయితే 'ఎక్స్‌పోజ్ చేసినంత తేలిక కాదు సావిత్రిగారిలా నటించడమంటే' అని కామెంట్ చేశాడు

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com